జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php


**కావలెను**

స్నేహ గ్రూప్, హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

సంపుటి 16 సంచిక 86 విశాఖపట్నం | శనివారం 18 నవంబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00

# భూములపై పేదలకే సర్వహక్కులు..

- రాష్ట్రవ్యాప్తంగా 42,307 మంది రైతులకు 46,463.82 ఎకరాలపై హక్కులు కల్పిస్తూ డీకేటీ పట్టాలు పంపిణీ
- శ్మశాన వాటికలు లేని దళిత వాడల కోసం రాష్ట్రంలో 1,563 గ్రామాల్లో 951 ఎకరాల ప్రభుత్వ భూముల కేటాయింపు.
- నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీలు అంటుంటే ఈ పెత్తందారులకు నచ్చడం లేదు
- గజ దొంగల ముఠా మాటలు నమ్మి మోసపోవద్దు..
- చంద్రబాబు ఏనాడూ ప్రజలకు మంచి చేసి అధికారంలోకి రాలేదు..
- నూజివీడు బహిరంగ సభలో సిఎం జగన్




నూజివీడు, నవంబర్ 17, ప్రజాపాలన ప్రతినిధి: పేదల భూములపై వారికి సర్వ హక్కులు కల్పించింది మీ బిడ్డ ప్రభుత్వమే అని సిఎం వైయస్ జగన్ మోహన రెడ్డి పేర్కొన్నారు. రైతుల భూ సమస్యలకు పరిష్కారం చూపించామని, 2003 నాటి అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తున్నామని, కొత్తగా డీకేటి పట్టాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. పేదవాళ్లకు వెన్నుదన్నుగా ఉంటే పెత్తందార్లకు నచ్చడం లేదని, పేదవర్గాల పట్ల బాధ్యతగా చిత్తశుద్ధితో వ్యవహరిస్తుంటే ప్రతిపక్షం కుట్రలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. నూజివీడు పట్టణంలో శుక్రవారం నిర్వహించిన బహిరంగ సభలో సిఎం జగన్ పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46,463.82 ఎకరాలకు సంబంధించి 42,307 మందికి డీకేటీ పట్టాలు పంపిణీ చేశారు. నిరుపేదలకు భూముల పంపిణీని ప్రారంభించడంతోపాటు అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించడం, లంక భూములకు పట్టాలు అందజేశారు. చుక్కల భూములు, షరతుల గల పట్టా భూములు, సర్వీస్ ఇనాం భూములను 22ఏ జాబితా నుంచి తొలగించడం, భూమి కొనుగోలు పథకం కింద ఇచ్చిన భూములపై హక్కుల కల్పన, గిరిజనులకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీని సిఎం జగన్ ఈ సభలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నూజివీడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మొదటి దశలో 18లక్షల ఎకరాల సర్వే పూర్తి చేశామని, రెండో దశలో 24.6 లక్షల ఎకరాల సర్వే పూర్తి చేశామని, నాలుగు వేల గ్రామాల్లో రీసర్వే పూర్తయిందని, సర్వే పూర్తైన గ్రామాల్లో అక్కడి సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చుని, భూ తగాదాల సమస్యలకు పరిష్కారం చూపిస్తూ రికార్డులు అప్‌డేట్ చేశామని తెలిపారు.

(మిగతా 2లో..)

## జగన్ ది ఐరెన్ లెగ్...

### ఎక్కడ కాలుపెట్టిన కరవు కాటకమే: నారా లోకేష్



అమరావతి: ప్రజాపాలన ప్రతినిధి : ఎపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎక్కడుంటే కరవు అక్కడుంటుందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు.. ట్విటర్ వేదికగా ట్విట్ చేస్తూ. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు జగన్, కరవు కవల పిల్లలు అని సెటైర్లు వేశారు. రాష్ట్రంలో కరవు విలయతాండవం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శలు చేశారు. వైఎస్ జగన్ విధానాలపై రైతులు విసుగెత్తిపోయారని త్వరలోనే జగన్ పని అయిపోతుందంటూ హెచ్చరించారు. ఐరన్ లెగ్ జగన్‌ను రాష్ట్రమంతా ద్వేషిస్తోందని అన్నారు..

## కాయ్ రాజా..! కాయ్..!!

### తెలంగాణ ఎన్నికలపై ఏపీలో బెట్టింగ్‌లు




అమరావతి,: ఏపీలో తెలంగాణ ఎన్నికల వేడి సెగ తగులుతోంది. ఈ నెల 30న జరిగే తెలంగాణ ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నువ్వా? నేనా? అనే రీతిలో తలపడుతున్నాయి. అక్కడ ఉత్కంఠ భరితంగా ఎన్నికలు సాగుతుండటంతో ఏపీ ప్రజల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది. తెలంగాణ ఎన్నికల ఫలితాలు ఏపీపై ప్రభావం చూపుతుందనే రాజకీయ పరిశీలకుల అంచనాల నేపథ్యంలో.. ఏపీ ప్రజల ఆసక్తిని సొమ్ము చేసుకునేందుకు రాజకీయ బుకీలు రంగంలోకి దిగారు. తమ అనుచరుల ద్వారా పెద్ద ఎత్తున పందేలు నిర్వహించే పనిలో ఉన్నారు. పలువురితో సంప్రదింపులు జరుపుతూ పెద్ద ఎత్తున పందేలు కడుతున్నట్లు తెలిసింది. తెలంగాణ ఎన్నికలపై ఏపీలో ఇప్పటికే రూ.200 కోట్ల వరకు పందేల రూపంలో సొమ్ము చేతులు మారినట్లు చెపుతున్నారు. ఎన్నికల నాటికి ఇది ఎంత వరకు వెళుతుందనేది రోజు రోజుకూ చోటు చేసుకునే పరిణామాలను బట్టి ఉంటుంది. ప్రపంచ కప్ -23 ఆదివారంతో ముగుస్తుంది. న్యూజిలాండ్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో ఫైనల్స్‌కు భారత్ చేరింది. భారత్‌పై ఇప్పటికే పెద్ద ఎత్తున ఆశలు రేకెత్తిస్తుండటంతో క్రికెట్ బుకీల పంట పండిందనే చెప్పొచ్చు. మూడు రోజుల్లో ప్రపంచ కప్ ముగుస్తుండటంతో తెలంగాణ ఎన్నికలను వేదికగా చేసుకొని సొమ్ము చేసుకునే వ్యూహంతో రాజకీయ బుకీలు ఉన్నారు. ఇప్పటికే కోస్తా, ఉభయ గోదావరి జిల్లాల్లో పెద్ద ఎత్తున పందెం కాసేవాళ్లతో బుకీల అనుచరులు సంప్రదింపులు జరుపుతున్నారు. ప్రతి ఏటా సంక్రాంతికి కోస్తా ఉభయ గోదావరి జిల్లాల్లో పెద్ద ఎత్తున కోడిపందేలు జరుగుతుంటాయి. (మిగతా 2లో..)

## గన్నవరంలో రాహుల్ గాంధీకి అపూర్వ స్వాగతం..



ఎన్టీఆర్ జిల్లా : తెలంగాణ ఎన్నికల ప్రచారం కోసం గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రాహుల్ గాంధీకి అపూర్వ స్వాగతం లభించింది. ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న రాహుల్ గాంధీకి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. ఏపీ సీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీలతో పాటు పలువురు నాయకులు రాహుల్ గాంధీకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొద్దిసేపు ఏపీలోనే తాజా రాజకీయ పరిస్థితులపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు. అనంతరం రాహుల్ గాంధీ ప్రత్యేక హెలికాప్టర్ లో తెలంగాణ ఎన్నికల ప్రచారం కోసం తరలివెళ్లారు.

## మధ్యప్రదేశ్‌లో 71.16 శాతం పోలింగ్ నమోదు..



భోపాల్: ప్రజాపాలన ప్రతినిధి :మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో రికార్డు ఓటింగ్ నమోదైంది. శుక్రవారం పోలింగ్ సమయం ముగిసేటప్పటికి 71.16 శాతం ఓట్లు పోలయ్యాయి. మధ్యప్రదేశ్‌లోని మొత్తం 230 స్థానాలకు శుక్రవారం ఒకే విడతలో పోలింగ్ జరిగింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. ఇప్పుడు అభ్యర్థుల భవితవ్యం ఈవీఎం మిషన్లలో నిక్షిప్తమై ఉన్నది. డిసెంబర్ 3న ఫలితాలు వెల్లడికానున్నాయి. అదేవిధంగా ఛత్తీస్‌గఢ్‌లో కూడా రెండో విడతలో భాగంగా 70 స్థానాలకు పోలింగ్ జరిగింది. ఛత్తీస్‌గఢ్‌లోని మొత్తం 90 స్థానాలకుగాను ఈ నెల 7న తొలి విడతలో 20 స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. మిగత 70 స్థానాలకు ఇవాళ పోలింగ్ జరిగింది. శుక్రవారం పోలింగ్ సమయం ముగిసేటప్పటికి 68.15 శాతం పోలింగ్ నమోదైంది. ఫలితాలు డిసెంబర్ 3న వెల్లడికానున్నాయి.

## బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం

### 'మిధిలి' తుఫాను గా నామకరణం



అమరావతి : ప్రజాపాలన ప్రతినిధి :పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం మరింత బలపడి గురువారానికి తీవ్ర వాయుగుండంగా మారింది. ఈ తుపాను కు అధికారులు 'మిధిలి' గా నామకరణం చేశారు. ఈ తుపాను ఉత్తర ఈశాన్య దిశగా గంటకు 20 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తోంది. బంగాళాఖాతంలో మిధిలి తుఫాను తీరం వైపు వెళుతోంది. ఒడిశా పారాదీప్ కు దక్షిణంగా 190 కిలోమీటర్లు, వెస్ట్ బెంగాల్ దిగాకు నైరుతి దిశ గా 200, బంగ్లాదేశ్ ఖేపు పారాకు నైరుతి దిశగా 220 కిలోమీటర్ల దూరంలో మిధిలి కేంద్రీకృతమైంది. రేపటికి (18వ తేదీ నాటికి) బంగ్లాదేశ్ ఖేపు పార మోంగ్ల మధ్య తీరం దాటుతుందని ఐఎండి ప్రకటించింది. ఈ తుఫాను ప్రభావంతో వెస్ట్ బెంగాల్ ఈశాన్య రాష్ట్రాలకు వర్ష సూచన ఉందని తెలిపింది. ఇప్పటికే ఆయా తీరాల్లో బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయి. మరోవైపు శ్రీలంక ఆగ్నేయ బంగాళాఖాతం పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం, తుఫానుకు అనుబంధంగా అల్పపీడన ద్రోణి కొనసాగుతోంది. ఎపిలో అక్కడక్కడా చెదురుమదురు వర్షాలు కురుస్తాయని మత్స్యకారులు వేటకు వెళ్లద్దని ఐఎండి సూచించింది.



# భూములపై పేదలకే సర్వహక్కులు..

(మొదటిపేజీ తరువాయి)

వేల మంది సర్వేయర్లతో వేగంగా సర్వే చేపడుతున్నామని, అసైన్డ్ భూములకు భూ హక్కులు కల్పిస్తున్నామని, చుక్కల భూములకు సైతం పరిష్కారం చూపించామన్నారు. శ్మశాన వాటికలు లేని దళిత వాడల కోసం రాష్ట్రంలో 1,563 గ్రామాల్లో 951 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు. రాష్ట్ర చరిత్రలోనే ఎప్పటికీ కూడా గొప్పగా నిలబడే రోజుగా నేడు నిలుస్తుందన్నారు. దశాబ్దాలుగా కేవలం అనుభవదారులుగా ఉన్న రైతులకు, వారు సాగు చేసుకుంటున్న భూములపై చట్టబద్ధంగా హక్కులు ఇచ్చే కార్యక్రమం జరుగబోతోందని, ఇదొక్కటే కాకుండా కొత్తగా డీకేటీ పట్టాలు ఇచ్చే విషయం కూడా ఈ సందర్భంగా జరుగబోతోందని సిఎం జగన్ తెలిపారు. మీ బిడ్డ ప్రభుత్వంలో జరుగుతున్న పనులను, 53 నెలల పరిపాలనను ఒకసారి గమనిస్తే.. గతంలో ఎప్పుడూ చూడని విధంగా ముందడుగులు పడుతున్నాయని అన్నారు.

**నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీలు అంటుంటే పెత్తందారులకు నచ్చటంలేదు:**

"ఈ రోజు గర్వంగా చెబుతున్నాను....నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలునా అనే పదాలు నానోట్లో నుంచి ఈ మాటలు ఎప్పుడు వచ్చిన కూడా ఆ పేదవాడిపై ప్రేమ చూపిస్తూ ఎప్పుడు మాట్లాడినా కూడా ఇలాంటి ప్రేమ, పిలుపు పెత్తందార్లకు నచ్చదని నాకు తెలుసు. నా పిలుపులోనూ, నా మనసులోనూ మాత్రమే కాకుండా 53 నెలల పరిపాలన చూస్తే నా చేతల్లో కూడా ఈ వర్గాల పట్ల ఎంత చిత్తశుద్ధితో వ్యవహరించామో ఈ కార్యక్రమం గొప్పగా కనిపిస్తోంది" అని సిఎం ఆనందం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో వందేళ్ల తరువాత మన ప్రభుత్వం ఆధ్వర్యంలో రీ సర్వే కార్యక్రమం చేస్తున్నామని, 17406 రెవెన్యూ గ్రామాల్లో మొదట రెండు దశల్లో ఏకంగా 4 వేల గ్రామాల్లో భూముల రీ సర్వే కార్యక్రమం విజయవంతం చేశామని, మరో విడతగా 2 వేల గ్రామాల్లో పూర్తి చేసి ఇవాళ మూడో విడత కార్యక్రమం మొదలుపెడుతున్నామని మొత్తంగా 42.60 లక్షల ఎకరాల్లో రీ సర్వే పూర్తి అయ్యింది. భూ హక్కు పత్రాలు అందజేశామని, 45 వేల సరిహద్దు తగాదాలు పరిష్కరించామని చెప్పడానికి గర్వపడుతున్నాని అన్నారు. 4 వేల గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి ఈ గ్రామాల్లో 43.33 లక్షల కమతాలను నిర్ధారిస్తూ వాటి సరిహద్దులు నిర్ణయిస్తూ సరిహద్దు రాళ్లు పాతడం పూర్తి చేశామని, గ్రామ సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్లు మీ బిడ్డ ప్రభుత్వంలోనే జరుగుతున్నాయని ఉదా?టించారు. భూ తగాదాలకు పరిష్కారం చూపుతూ రికార్డులు అప్‌డెట్ చేశామన్నారు. ఇప్పటికే 15 వేల మందికి పైగా గ్రామ, వార్డు సచివాలయాల్లో సర్వేయర్లు నిమగ్నమై రైతులకు మంచి చేసేందుకు అడుగులు ముందుకు వేసే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. రెండో అంశం 20 ఏళ్లకు పైగా అసైన్డ్ భూములపై లబ్ధిదారులకు సర్వహక్కులు కల్పించే కార్యక్రమం మీ బిడ్డ ప్రభుత్వంలోనే జరుగుతున్నాయని, దీని వల్ల 27.42 లక్షల ఎకరాలకు సంపూర్ణ హక్కులు కల్పించగా 15.41 లక్షల మంది పేద రైతులకు మంచి జరుగబోతోందని ఆలోచన చేయాలని ప్రజలను కోరారు. ప్రధానంగా పేద సామాజిక వర్గాలకు మంచి జరిగే గొప్ప కార్యక్రమమని, ఇదీ పెత్తందార్ల పోకడలపై మీ బిడ్డ ప్రభుత్వం సాధించిన విజయంగా ఎప్పటికీ నిలిచిపోతుందని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో అసైన్డ్ భూములు తన అత్తగారి సొత్తు అన్నట్లుగా ఆక్రమించుకున్నారని, ఈ రోజు ఆ అసైన్డ్ భూముల హక్కులను పూర్తిగా ఆ పేదవాడికి ఇస్తున్నామని చెప్పారు. మూడో అంశం.. చుక్కల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించడం జరిగిందని, బ్రిటిష్ పాలనలో రీ సర్వే అండ్ సెటిల్‌మెంట్ రిజిస్ట్రర్‌లో నమోదు చేసే సమయంలో వివరాలు అందుబాటులో లేని భూములను చుక్కల భూములుగా చూపారని, గత చంద్రబాబు పాలనలో 2016లో 22ఏ జాబితాలో చేర్పించారని గుర్తు చేశారు. రైతులు అల్లాడిపోయారని భూములున్నా యని కానీ, హక్కులు లేవని సీఎం




ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణం చంద్రబాబు ఈ భూములను నిషేధిత జాబితాలో చేర్చటమేనని, 2.6 లక్షల ఎకరాల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించడంతో 1.2 లక్షల మంది రైతులకు మంచి జరిగించామని, ఇదీ కూడా మీ బిడ్డ పాలనలోనే జరిగిందని ఉద్ఘాటించారు. నాలుగో అంశం.. పేదవాడికి భూ హక్కులు కల్పించేందుకు మీ బిడ్డ ఎంత గొప్పగా అడుగులు వేశాడని చెప్పడానికి ఇంకో ఉదాహరణ ఇది. షరతులు గల పట్టా భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించింది కూడా మీ బిడ్డ ప్రభుత్వమేనని, అప్పుడెప్పుడో 1934లో రీ సర్వే రిజిస్టర్ రిమార్క్స్ కాలమ్‌లో షరతులు గల పట్టాగా నమోదు చేసి ఆ భూములను కూడా ఆ రైతులకు కూడా హక్కులు ఇవ్వని పరిస్థితిలో ఉండగా, వారికి మంచి చేసేందుకు షరతులు గల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ రైతులకు విముక్తి కలిగిన్తూ ఏకంగా 33,394 ఎకరాలు సాగు చేసుకుంటున్న 22,042 మంది రైతులకు మంచి జరిగిన్తూ సర్వహక్కులను ఆ పేదవాడి చేతుల్లో పెట్టిన ప్రభుత్వం కూడా మీ బిడ్డ ప్రభుత్వమే అని చెప్పడానికి గర్వపడుతున్నానని అన్నారు. ఐదో అంశం.. పేదవాడి కోసం తపిస్తూ పేదవాడికి భూ హక్కులు కల్పిస్తూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొన్న భూముల మీద లోన్లుగా రాసుకున్నారు. ఆ భూములపై హక్కులు కోల్పోయిన ఎస్సీ రైతుల రుణాలు మాఫీ చేస్తూ వారికి సర్వ హక్కులు కల్పించింది కూడా మనందరి ప్రభుత్వమే అని చెప్పడానికి గర్వపడుతున్నాను. దీని వల్ల రాష్ట్రవ్యాప్తంగా 22,387 ఎకరాలను నిరుపేదలైన 22346 మంది దళితులకు పంపిణీ చేసిన ఆ భూములన్నింటిని కూడా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా తాకట్టు పెట్టిన భూములను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించి, ఆ రుణాలు మాఫీ చేసి ఆ రైతులకు పూర్తి హక్కులు కల్పించామని చెప్పుకొచ్చారు. ఆరో అంశం.. ప్రతి పేదవాడికి ఎంపవర్ చేయాలని, చెయ్యి పట్టుకొని నడవాలని గిరిజనులకు మంచి చేసేందుకు ఆర్‌వోఎఫ్‌ఆర్ పట్టాల పంపిణీ చేపట్టామని, కొండల్లో నివాసం ఉంటున్న గిరిజన సోదరులకు సాగు హక్కులు కల్పిస్తూ 1,56,655 గిరిజన కుటుంబాలకు మంచి జరిగిస్తూ 3,26,982 ఎకరాలను పంపిణీ చేసిన ప్రభుత్వం కూడా మీ బిడ్డ ప్రభుత్వమే అని ఆనందం వ్యక్తం చేశారు. ఏడో అంశం.. లంక భూములు సాగు చేసుకుంటున్న రైతులకు ఎలాంటి పట్టాలు లేకపోవడంతో వారికి లోన్లు ఇచ్చే పరిస్థితి లేదని, ఏ సహకారం అందడం లేదని, తరతరాలుగా లంక భూములు సాగుచేసుకుంటున్న రైతులను గుర్తించి వారికి డీకేటీ, లీజ్ పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఎంజాయ్‌మెంట్ సర్వే ద్వారా నిర్ధారించి ఏ, బీ కేటాగిరిలకు డీకేటీ పట్టాలు, సీ, డీ కేటగిరిలో లీజ్ పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని, 17,760 మంది నిరుపేదలకు మంచి జరిగిస్తూ ఈ రోజే ఇక్కడి నుంచి శ్రీకారం చుడుతున్నామని అన్నారు. ఎనిమిదో అంశం.. సర్వీస్ ఈనాం భూములను నిషేధిత జాబితా కింద పెట్టారని, వీటి అన్నింటిని కూడా గ్రామ ఇనాం భూములన్నింటిని కూడా నిషేధిత జాబితా నుంచి



తొలగిస్తూ ఆదేశాలు జారీ చేశమని, ఆ భూములకు సంబంధించి 1,61,584 మంది నా రైతులకు మరి ముఖ్యంగా కుమ్మరి, కమ్మరి, చాకలి, మంగలి వృత్తుల వారికి మంచి జరిగిస్తూ, వారి సమస్యలను పరిష్కరిస్తూ వారి భూములను నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ వారికి పూర్తి హక్కులు ఇచ్చామని సీఎం జగన్ చెప్పారు. తొమ్మిదో అంశం.. పేదలకు భూములకు సంబంధించి మరో ముఖ్య నిర్ణయం తీసుకున్నామని, ఈ రోజు ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మరో 42307 మంది నిరుపేదలకు అక్షరాల 46463 ఎకరాల భూ పంపిణీ చేసే కార్యక్రమానికి ఈ రోజు ఇక్కడి నుంచి శ్రీకారం చుడుతున్నామని, దీని వల్ల నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు, నా మైనారిటీలు, నా నిరుపేద వర్గాలకు మంచి చేసే అడుగులు ఇక్కడి నుంచి పడుతున్నాయని చెప్పారు. ఇలా 53 నెలల పాలనలో భూములకు సంబంధించి ప్రతి పేదవాడిని చెయ్యి పట్టుకుని నడిపించేందుకు 9 అంశాలు చెప్పాను. మన పేదల కోసం ఏ పెత్తందారి ప్రభుత్వం గతంలో ఎప్పుడు చేయని విధంగా భూములపై సర్వ హక్కులు పేదవాడికి ఇచ్చే అంశం, కొత్తగా డీకేటీ పట్టాలు ఇచ్చింది మన ప్రభుత్వంలోనే.. రాష్ట్రవ్యాప్తంగా అక్షరాల 35,44,866 ఎకరాలకు సంబంధించి 20,24,709 మంది పేదలకు హక్కులు కల్పించి వారి చేతుల్లో పెట్టిన ప్రభుత్వం మీ బిడ్డ ప్రభుత్వవే అని ఈ రోజు సగర్వంగా తెలియజేస్తున్నాను. ప్రతి పేదవాడు కూడా కాలర్ ఎగరేసి అదిగో మా అన్న..మా అన్న ప్రభుత్వం మా ప్రభుత్వం..మా కోసం ఆలోచన చేసేవాడు ఒకడు ఉన్నాడని చెప్పుకునే విధంగా మీ బిడ్డ పాలన సాగిందని చెప్పడానికి గర్వపడుతున్నాను" అని సీఎం జగన్ అన్నారు

**శ్మశాన వాటికలు లేని దళిత వాడల కోసం రాష్ట్రంలో 1,563 గ్రామాల్లో 951 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయింపు:**

ప్రతి పేదవాడి గురించి ఆలోచన చేస్తూ.. ఇంకో గొప్ప అడుగు పడిందని, స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు అయినా కూడా ఎస్సీ వర్గాలకు శ్మశానవాటికలు లేవని, అంతిమ సంస్కారాల విషయంలో కూడా అంటరానితనం పాటించే విషయం ఉంటే మనుషులుగా మనం ఏం ఎదిగామని ఆలోచన చేయాలి. మొత్తంగా శ్మశాన వాటికల కోసం 1854 గ్రామ సచివాలయాల పరిధిలో 1250 ఎకరాలు అవసరమని నివేదికలు ఇచ్చారని, 1563 సచివాలయాల పరిధిలో ఇప్పటికే 951 ఎకరాల భూమిని సేకరించి గ్రామపంచాయతీలకు అప్పగించామని ఇంత చిన్న విషయాన్ని కూడా పరిశీలించి మేలు చేస్తున్నామని చెప్పారు. మనందరి ప్రభుత్వం దేశ చరిత్రలో ఎక్కడా కూడా కనివినీ ఎరుగని విధంగా భూములపై పూర్తి హక్కులు ఇచ్చిందంటే దానికి కారణం, పేదలు, రైతుల గుండె చప్పుడు విన్న ప్రభుత్వం కాబట్టే ఇవన్నీ కూడా మనసు పెట్టి చేసిందని, మనందరి ప్రభుత్వంలో సామాజిక న్యాయం నినాదంగా కాదు.. ఒక విధానంగా అమలు చేస్తున్నామని సంతోషం వ్యక్తం చేశారు. నా పేద వర్గాలను అక్కున చేర్చుకొని సామాజిక, ఆర్థిక న్యాయం చేయగలిగామని, నేరుగా బటన్ నొక్కడం, నా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి నేరుగా రూ.2.40 లక్షల కోట్లు పంపించానని ఉద్ఘాటించారు.

**ప్రజలకు మంచి చేసి చంద్రబాబు ఎప్పుడూ సీఎం కాలేదు:**

గత ముఖ్యమంత్రి చంద్రబాబు లాగా కాదు..తన వర్గం కోసం, తన వాళ్ల కోసం, తన గజదొంగల ముఠా కోసం పేదల ప్రయోజనాలను తాకట్టుపెడితే జరిగేది సామాజిక న్యాయం కాదు..సామాజిక అన్యాయం అవుతుంది. తన గజ దొంగల ముఠా కోసం, జన్మభూమి కమిటీల కోసం దోచుకున్నది పంచుకోవాని కోరుకునే వ్యక్తి సిఎం స్థానంలో కూర్చుంటే రైతులకు ఎంతగా అన్యాయం చేస్తాడో మనం చూశాం. 2014-19 వరకు ఐదేళ్ల కాలంలో చంద్రబాబు ఎంత మందిని మోసం చేశారో చూశాం. ఇవన్నీ గుర్తుకు తెచ్చుకోండి. చంద్రబాబు ఏనాడు కూడా ప్రజలకు మంచి చేసి ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోలేదు. తాను తీసుకొచ్చిన మంచి స్కీముల వల్లనో, లేక తాను చేసిన మంచి పనుల వల్లనో ఈ బాబు ఏనాడు కూడా సీఎం కాలేదు. కూతురును ఇచ్చిన మామ ఎన్టీ రామారావును వెన్నుపోటు పొడిచి మొట్టమొదటిసారి చంద్రబాబు సీఎం అయ్యాడు. రెండోసారి అప్పట్లో కార్గిల్ యుద్ధం పుణ్యానా సీఎం అయ్యాడు. మళ్లీ మూడోసారి సీఎం అయ్యి.. ప్రజలకు ఇంద్రలోకాన్ని చూపించాడు. రైతుల రుణాలు మాఫీ చేస్తానని, పొదుపు రుణాలు మాఫీ చేస్తానని నమ్మించాడు. చదువుకుంటున్న పిల్లలను కూడా వదల్లేదు. ఇంటింటికీ ఓ ఉద్యోగం..ఉద్యోగం ఇవ్వకపోతే రూ.2 వేల నిరుద్యోగ భృతి అన్నాడు. జాబు రావాలంటే బాబు రావాలన్నారు. ఎంతగా రైతులను, అక్కచెల్లెమ్మలను, చదువుకుంటున్న పిల్లలను మోసం చేశాడో, అవ్వతాతలను కూడా వదల్లేదు. అందుకే 2019 ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబు గూబ గుయ్యి అనిపించేలా తీర్పు ఇచ్చారు. సౌండ్ కూడా రీ సౌండ్ వచ్చేలా 151 స్థానాల్లో మీ బిడ్డను గెలిపించారని సిఎం జగన్ దుయ్యబట్టారు.

## పి గన్నవరానికి పోటీ...

కాకినాడ, నవంబర్ 17, :మరో 6 నెలల్లో ఎన్నికల నగారా మ్రోగనున్న నేపథ్యంలో ఆశావహులు క్యూ కడుతున్నారు. అయితే డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని రిజర్వుడు స్థానం అయిన పి.గన్నవరంలో అయితే ఈ పోటీ మరింత పెరిగింది. అన్ని పార్టీల నుంచి ఆశావహులు బరిలో మేమున్నామంటే మేమున్నామని తెగ ఆరాటపడుతున్నట్లు తెలుస్తోంది. అధికార వైసీపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు మరోసారి టికెట్ ఆశిస్తుండగా, అదే వైసీపీ నుంచి చాలా మంది తమ కర్చీఫ్‌లు వేసుకునేందుకు తెగ ప్రయత్నాలు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఈ స్థానం కోసం వైసీపీ నుంచి అమలాపురం ఎంపీ చింతా అనురాధ చాలా ప్రయత్నాలు చేస్తున్నారన్న టాక్ బాగా వినిపిస్తుంది. మరో వైపు సిట్టింగ్ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు తన స్థానాన్ని పదిలం చేసుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తుండగా ఇదే నియోజకవర్గంలోని అయినవిల్లి జడ్పీటీసీగా ఉన్న గన్నవరపు శ్రీనివాసరావు కూడా అంతే స్థాయిలో టిక్కెట్టు దక్కించుకునేందుకు చాలా ప్రయత్నాలు చేస్తున్నారని తెలుస్తోంది. ఇక అమలాపురం నియోజకవర్గానికి చెందిన మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు శ్రీకాంత్ కూడా అమలాపురంలో అవకాశం రాకుంటే పి.గన్నవరం తనకు ఇవ్వాలన్న ప్రపోజల్ కూడా పెట్టినట్లు తెలుస్తోంది..తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ పొత్తు పెట్టుకుని పోటీలో దిగే అవకాశం ఉన్నా పి.గన్నవరం నియోజకవర్గం నుంచి అటు టీడీపీ, ఇటు జనసేన పార్టీల నుంచి ఆశావహులు మాత్రం తెగ వరుస కడుతున్నారు. టీడీపీ నుంచి నియోజకవర్గ బాధ్యతలు స్వర్గీయ జీఎంసీ బాలయోగి తనయుడు గంటి హరీష్ మాధుర్ బాలయోగి పర్యవేక్షిస్తున్నారు. అయితే ఈ నియోజకవర్గానికి ఇంతవరకు ఇంఛార్జీని నియమించకపోగా రాజోలు గనుక జనసేనకు కేటాయిస్తే అక్కడి మాజీ ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావుకు ఇచ్చే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతోంది. ఇక జనసేన నుంచి అయితే ఒక పోలీసు అధికారి తన పదవికి వాలంటీర్ టిటైర్మెంట్ తీసుకుని మరీ బాగా ప్రయత్నాలు చేస్తున్నారట. ఇక మరో ఎన్ఆర్ఐ కూడా తనకు కానీ, తన భార్యకు కానీ జనసేన పార్టీ తరఫున టిక్కెట్టు ఇప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. అయితే ఇంతకు పి.గన్నవరం నియోజకవర్గం నుంచి టీడీపీ పోటీ చేస్తుందా లేక జనసేన రంగంలోకి దిగుతుందా అన్నది క్లారిటీ లేకపోయినా ఆశావహులు మాత్రం తమ ప్రయత్నాల్లో బిజీ అయిపోతున్నారు.గెలుపు గుర్రాలకే టిక్కెట్టు ఇస్తారని, ఎమ్మెల్యేల పనితీరుపై ఎప్పటికప్పుడు సర్వే చేయించి నివేదిక రప్పించుకుంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ సారి ఎన్నికల్లో ఏ మాత్రం రిస్క్ చేయరన్నది నిజం అంటున్నారు పరిశీలకులు. ఈ నేపథ్యంలోనే పి.గన్నవరం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు మాత్రం అధిష్టానం దృష్టిలో మంచి మార్కులు కొట్టలేకపోయారని ప్రచారం జరుగుతోంది.

## కాయ్ రాజా..! కాయ్..!!

(మొదటిపేజీ తరువాయి)

వీటిని సొమ్ము చేసుకునేందుకు హైదరాబాద్, ముంబై తదితర ప్రాంతాల నుంచి బుకీలు ముందుగానే వచ్చి ఇక్కడ మకాం చేస్తుంటారు. ఈ మధ్యలో వచ్చిన తెలంగాణ ఎన్నికలు వారికి వరంగా మారిందని చెప్పొచ్చు. ప్రపంచ కప్ పోటీలు ముగిసిన మరుసటి రోజు నుంచే తెలంగాణ ఎన్నికలపై పెద్ద ఎత్తున పందేలు కట్టేందుకు పలువురిని సిద్ధం చేస్తున్నారు.

బంపర్ ఆఫర్లు..

తెలంగాణ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే ప్రభుత్వంపై ఏపీలో నెలకొన్న ఆసక్తిని బట్టి బుకీలు పలు ఆఫర్లు ఇస్తున్నట్లు తెలిసింది. కోసు పందేల జోరు కూడా పెరిగింది. అధికారంలోకి వచ్చే పార్టీపైనే కాకుండా..జిల్లాల్లో మెజారిటీ సీట్లు ఎవరికి వస్తాయి? ఎన్నికల బరిలో నిలిచిన ప్రముఖుల గెలుపోటములపై కూడా జోరుగా పందేలు సాగుతున్నాయి. పందేలు కట్టే వారి ఆలోచనలను బట్టి గెలిస్తే ఒకటికి..ఒకటిన్నర ఇస్తామంటూ పందెం రాయుళ్లను ప్రలోభపెడుతున్నారు.

కర్నాటక ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కాంగ్రెస్‌పై అంచనాలు పెరిగాయి. ఇదే సమయంలో బీఆర్ ఎస్ శక్తిని కూడా తక్కువ అంచనా వేయలేమని పలువురు చెపుతున్నారు. గతంలో ముక్కోణపు పోటీ ఉంటుందని భావించినప్పటికీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీజేపీ కొంత వెనుకబడింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య నువ్వా? నేనా? అనే రీతిలో పోరుసాగుతోంది. ఏ మాత్రం పోల్ మేనేజ్‌మెంట్‌లో తేడా వచ్చిన ఫలితాలు తారుమారయ్యే అవకాశాలు ఉన్నాయి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని పందేలు సాగుతున్నాయి.

క్షేత్రస్థాయిలో ఆరా..

ఉత్కంఠత రేకెత్తిస్తున్న తెలంగాణ ఎన్నికలపై పందేలు కట్టేవారు ఆసక్తి చూపుతున్నారు. జిల్లాల వారీగా మనుషులను పంపి క్షేత్రస్థాయి పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. తెలంగాణలోని తమ స్నేహితులు, బంధువులు, పరిచయస్తులతో టచ్‌లో ఉంటూ ఎన్నికల సరళిపై వాకబ్ చేస్తున్నారు. అక్కడి నుంచి వచ్చే సమాచారం ఆధారంగా సొంతంగా సర్వేలు చేయించుకుంటున్నారు. ఇప్పటికే పెందేలు కట్టేందుకు సిద్ధమైన వారు సరిహద్దు జిల్లాలకు వెళ్లి పరిశీలించి వస్తున్నారు. కొందరు ఆయా జిల్లాల్లో ఒకట్రెండ్ రోజులు బస చేసి ప్రజల నాడీని బట్టి ఒక అంచనాకు వస్తున్నారు.

కీలకంగా జ్యోతిష్కులు..

తెలంగాణ ఎన్నికల్లో పందెం కాసేవాళ్లకు జ్యోతిష్కులు కూడా కీలకంగా మారారు. పందెం రాయుళ్ల సంప్రదింపుల నేపథ్యంలో వీరికి పెద్ద ఎత్తున డిమాండ్ ఏర్పడింది. ఎన్నికల్లో పోటీ చేసే పార్టీల భవిష్యత్‌పై జ్యోతిష్కుల ద్వారా తెలుసుకుంటున్నారు. పార్టీలకు నేతృత్వం వహించే వారి భవిష్యత్‌పై ఆయా పార్టీల గెలుపోటములు ఆధారపడి ఉంటాయనే నమ్మకం పందెం రాయుళ్లలో నెలకొంది. మరికొందరు తాము పందెం కాసే అభ్యర్థి జాతకాలు కూడా చూపించడం ద్వారా గెలుపోటముల పరిస్థితిపై ఒక అంచనాకు వచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. జ్యోతిష్కులు ఇచ్చే సమాచారం, క్షేత్రస్థాయి పరిస్థితులను అధ్యయనం చేసుకొని పందేలు కట్టేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. తెలుగు రాష్ట్రాల్లో చలికాలంలో సైతం వేడెక్కిస్తున్న తెలంగాణ ఎన్నికల ఫలితాలు డిసెంబర్ 3న వెలువడనున్నాయి. అప్పటి వరకు పందేల జోరు సాగుతూనే ఉంటుందని తెలుస్తోంది. మరి పందెం రాయుళ్ల భవిష్యత్ ఎలా ఉండబోతోందనేది తెలంగాణ ప్రజలు నిర్ణయించనున్నారు.

# మళ్లీ తెరపైకి గవర్నర్ వ్యవస్థ

తమిళనాడు, పంజాబ్ రాష్ట్రాల్లో గవర్నర్ వర్సెస్ సీఎంగా పోరు జరుగుతోంది. ఇటీవల పంజాబ్ గవర్నర్ భన్వరీ లాల్ పురోహిత్ వ్యవహార శైలిపై, అక్కడి ఆప్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గవర్నర్ పురోహిత పలు కీలక బిల్లులకు ఆమోదం తెలపడం లేదని సీఎం భగవంత్ మాన్ సర్కార్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. గవర్నర్లు నిప్పుతో చెలగాలమాడుతున్నారని మండి పడింది. ఈ కేసు విచారణ సందర్భంగా తమిళనాడు వ్యవహారం కూడా సుప్రీం ముందుకు వచ్చింది. అయితే అత్యున్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసి వారం రోజుల తర్వాత తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి 10 బిల్లులను తిప్పిపంపడం మరోసారి వివాదాస్పదంగా మారింది. ఇప్పటికే ఆ రాష్ట్రంలో గవర్నర్ రవికి, సీఎం స్టాలిన్ అతని పార్టీ డీఎంకేకి పొసగడం లేదు. చాలా సందర్భాల్లో డీఎంకే పార్టీ కార్యకర్తలు గవర్నర్‌కి వ్యతిరేకంగా పలు ప్రాంతాల్లో పోస్టర్లను అంటించారు. గవర్నర్ రవి బిల్లులను వాపస్ చేసిన కొన్ని గంటకే తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ ఎం. అప్పావు శనివారం ప్రత్యేక సమావేశానికి పిలుపునిచ్చారు.

అయితే ఈ బిల్లులను మరోసారి గవర్నర్‌కి డీఎంకే ప్రభుత్వం తిప్పిపంపాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇది జరిగితే గవర్నర్ తప్పనిసరిగా సంతకం చేయాల్సి వస్తుంది. బీజేపీ నియమించిన గవర్నర్ ఉద్దేశపూర్వకంగానే ఈ బిల్లల క్లియరెన్స్ లో జాప్యం చేస్తున్నాడని అధికార డీఎంకే పార్టీ ఆరోపిస్తోంది. ఇది ఎన్నికైన ప్రభుత్వాన్ని అణగదొక్కడం అని చెబుతోంది. బిల్లులను తిప్పి పంపడం ద్వారా ఉద్దేశపూర్వకంగానే ప్రజల అభిష్టాన్ని గవర్నర్ దెబ్బతీస్తాయని డీఎంకే ఆరోపిస్తోంది. యూనివర్సిటీల్లో వైస్ ఛాన్సలర్లను నియమించే గవర్నర్ అధికారాన్ని డీఎంకే ప్రశ్నిస్తోంది. గవర్నర్ రవి గతంలో నీట్ పరీక్ష మినహాయింపు బిల్లును వాపస్ చేశారు. రాష్ట్ర అసెంబ్లీ ఈ బిల్లును ఆమోదించిన తర్వాత మాత్రమే దానిని భారత రాష్ట్రపతికి పంపారు. ఆన్ లైన్ గేమింగ్ నిషేధం కోరుతూ వచ్చిన బిల్లుపై కూడా ఇదే వైఖరి అవలంభించారు. ప్రతిపక్ష పార్టీలకు చెందిన రాష్ట్ర ప్రభుత్వాలను తమ పాలనా విధులను నిర్వర్తించనీయకుండా అడ్డుపడుతున్న గవర్నర్ల తీరును రాజ్యాంగపరంగా ఎదుర్కొనేందుకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించవలసి రావడం బిజెపి పాలనలో భారత ఫెడరల్ వ్యవస్థకు



పట్టిన దుర్గతిగా భావించవచ్చు. తమ రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించిన బిల్లులను ఏళ్లతరబడి ఆమోదించకుండా నిలిపివేసిన గవర్నర్ల వైఖరిపై పంజాబ్, కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. బిల్లులపై నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని గవర్నర్‌ను ఆదేశించలేమన్న కేరళ హైకోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ బుధవారం ఆ రాష్ట్ర ప్రభుత్వం మరో స్పెషల్ లీవ్ పిటిషన్‌ను దాఖలు చేసింది. గవర్నర్ పరిశీలనకు పంపిన వాటిలో మూడు బిల్లులు ఇప్పటికే రెండేళ్లు పూర్తి కాగా మరో మూడు బిల్లులపై ఏడాదికి పైగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన 12 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ రవి ఆమోదం తెలపకుండా అడ్డుకున్నారు. పంజాబ్ గవర్నర్ భన్వరీలాల్ పురోహిత్ ఏడు బిల్లుల్ని పెండింగ్‌లో పెట్టారు.



రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్లు సాధ్యమైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలి. ద్రవ్య బిల్లులు మినహా మిగతావాటిని నిలుపుదల (విత్‌హోల్డ్) చేయడం, లేదా రాష్ట్రపతికి పంపడం చేయవచ్చు. నిలుపుదల చేస్తే ఏవైనా సెక్షన్లను సవరించడం గురించి లేదా బిల్లు మొత్తాన్ని పున:పరిశీలించాలంటూ వీలైనంత త్వరగా శాసనసభకు పంపాలి. శాసన సభ అదే బిల్లును తిరిగి ఆమోదించి పంపితే గవర్నర్ తప్పక ఆమోదముద్ర వేయాలని ఈ ఆర్టికల్ స్పష్టంగా పేర్కొంది. అంటే ప్రజల చేత ఎన్నికైన శాసనసభ చేసిన బిల్లులను చట్ట రూపం దాల్చకుండా చేసే హక్కు, అధికారం గవర్నర్‌కు లేవని రాజ్యాంగం తేల్చి చెప్పింది. తెలంగాణ గవర్నర్‌పై ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు, ఆర్టికల్ 200ని ప్రస్తావించింది. 'సాధ్యమైనంత త్వరగా' అనేది రాజ్యాంగపరంగా చాలా ముఖ్యమైనదనీ, రాజ్యాంగబద్ధంగా ఉన్నవారు ఆ విషయాన్ని మరచిపోకూడదని సుప్రీంకోర్టు పేర్కొన్న విషయం తెలిసిందే. బిల్లులపై నిర్ణయం తీసుకోవడంలో గవర్నర్ ఉద్దేశపూర్వకంగా జాప్యం చేయడం వల్ల శాసనసభకు, ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. రాజ్యాంగాన్ని ఉల్లంఘించే విధంగా వ్యవహరించే గవర్నర్లకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 361 రక్షణకు అర్హత లేదని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. పంజాబ్, కేరళ, తమిళనాడు ప్రభుత్వాల కేసు విచారణ సందర్భంగా గవర్నర్లు ఎన్నికైన ప్రజా ప్రతినిధులు కారంటూ భారత ప్రధాన న్యాయమూర్తి చేసిన వ్యాఖ్య ఎంతో అర్థవంతమైనది.. శాసన, పరిపాలన, న్యాయ వ్యవస్థల మధ్య అధికార పరిధులను రాజ్యాంగమే స్పష్టంగా నిర్దేశించింది. వాటి మధ్యగల లక్ష్మణ రేఖను ఉల్లంఘిస్తే సరి చేయవలసిన విద్యుక్త ధర్మం న్యాయ వ్యవస్థపైనే ఉంది. ఆ ధర్మాన్ని సర్వోన్నత న్యాయస్థానం నిర్వర్తిస్తుందని విశ్వసిద్దాం.

## త్రైమాసికా పన్నుల బకాయిలపై దృష్టిసారించండి: ఆర్ జేటీసీ ఎన్ శివరామ ప్రసాద్



విజయవాడ నవంబర్ 17 ప్రజా పాలన ప్రతినిధిశుక్ర వారం స్థానిక బందర్ రోడ్డు లోని జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో జిల్లా అధికారులతో ఉద్యోగులతో స మావేశంను జేటీసీ ఎన్ శివరామ ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ సంబంధించిన విష యాలపై ఆయన మాట్లాడారు. ప్రజలలో రోడ్డు భద్రత పై అవగాహన కల్పించే విధంగా వివిధ కార్యక్రమాల ను చేపట్టాలన్నారు. వాహనాల త్రైమాసిక పన్నుల చె ల్లింపుల ఎగవేత మీద ఆరా తీశారు. పన్నులు చెల్లిం చని వాహనాల జాబితాల ప్రకారం ఏరియాల వారిగా తనిఖీలు చేపట్టాలని, అటువంటి వాహనాలను సీజ్ చెయ్యాలని ఆయన ఆదేశించారు. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించిన వాహనాలపై నమోదు చేసిన కేసుల నుం డి జరిమానాలు, త్రైమాసిక పన్నులు, పెనాలిటీలు సు మారు రూ.47 కోట్లు జిల్లాలో వసూళ్లు చేయవలసి ఉ న్నవని వీటిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పన్నుల చెల్లింపుల ఎగవేత, జరిమానాలు, పె నాలిటీలు చెల్లించని వాహనాలను ఎప్పటికప్పుడు మండలాల వారిగా విభజించి తనిఖీ అధికారులతో వసూళ్లు చేపట్టాలన్నారు. తనిఖీ అధికారులకు ఇ చ్చిన లక్ష్యంతో పాటు అధిక విసిఆర్ లు నమోదు చే య్యాలన్నారు. ఈ సమావేశంకాలో డీటీసీ యం పురేం ద్ర, ఇంచార్జ్ ఆర్టిఓ ఆర్. ప్రవీణ్, మోటార్ వాహన త నిఖీ అధికారులు రాంబాబు, రమణ, జివిఎస్ఎన్ మూర్తి, వెంకటేశ్వర రావు, యం వి ఎన్ రాజు కార్యా లయపు ఏవో అబ్దుల్ సత్తార్, చంద్రకళ, యం రాజు బాబు ఉన్నారు.

## నేతల మధ్య వేడి పెంచుతున్న పోత్తులు

విజయవాడ, నవంబర్ 17, :కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం ఒకప్పుడు ప్రశాంతంగా ఉండే ప్రాంతంలో ఇప్పుడు రాజకీయ వేడి రగులుతోంది. కొంత కాలంగా తెలుగుదేశం ? వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్ర వివాదం సాగుతోంది. ఇక్కడ వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా సింహాద్రి రమేష్ బాబు ఉన్నారు. అసెంబ్లీ మాజీ స్పీకర్ బుద్ధ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జిగా కొనసాగుతున్నారు. కొంత కాలంగా ఈ ఇద్దరు నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబుపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు టీడీపీ ఇంచార్జి బుద్ద ప్రసాద్. అసలు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని బుద్ద ప్రసాద్ విరుచుకుపడ్డారు. టీడీపీ ఆరోపణలకు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కూడా గట్టిగానే కౌంటర్ ఇస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బుద్ధ ప్రసాద్ రైతులకు కనీసం సాగునీరు అందించలేకపోయాడని, అవుట్ ఫాయిల్ స్లూయిజ్ నిర్మాణంలో అవకతవకలు జరిగాయని ఎదురు దాడికి దిగారు. కాలువల అభివృద్ధి పేరుతో అవినీతికి పాలపడ్డారని ఆరోపిస్తున్నారు. ఇలా ఇద్దరు నేతలు ఒకరిపై మరొకరు పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నారు?తాజాగా రెండు పార్టీల మధ్య వివాదం మరింత ముదిరింది. ఇటీవల టీడీపీ-జనసేన పార్టీలు ఉమ్మడిగా ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడి చేశాయి. ఇదికాకుండా వైసీపీ జెండాలు తగులబెట్టడం, కొత్తగా కట్టిన జెండా దిమ్మెలను పగలగొట్టడం తో ప్రశాంతంగా ఉన్న అవనిగడ్డలో అగ్నికి ఆజ్యం పోసినట్లైంది. కొంతకాలం వరకూ టీడీపీ ఇంచార్జి మండలి బుద్ధ ప్రసాద్, ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు మధ్య కేవలం అవినీతి ఆరోపణల మీదే మాటల యుద్ధం జరిగింది. అయితే ఇటీవల టీడీపీ-జనసేన కలిసి ఉమ్మడిగా ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చాయి. సీఎం వైఎస్ జగన్ అవనిగడ్డ పర్యటనలో హామీ ఇచ్చిన విధంగా రూ. 93 కోట్లు నిధులు విడుదల చేయాలని డిమాండ్‌తో ఎమ్మెల్యే ఆఫీస్ ముట్టడికి బయలుదేరారు. అవనిగడ్డలో 144 సెక్షన్ ఉన్నప్పటికీ ఎమ్మెల్యే కార్యాలయం వైపు కొంతమంది టీడీపీ-జనసేన కార్యకర్తలు దూసుకెళ్లారు. తన కార్యాలయం వైపు దూసుకొస్తున్న వారిని అడ్డుకునేందుకు ఎమ్మెల్యే రమేష్ బాబు సైతం స్వయంగా రంగంలోకి దిగారు. అప్పటి నుంచి అవనిగడ్డ లో రాజకీయం నివురుగప్పిన నిప్పులా మారింది. తాజాగా వారం క్రితం అవనిగడ్డ మండలం పులిగడ్డ పాతకోట వద్ద వైసీపీ జెండాను గుర్తుతెలియని వ్యక్తులు తగులబెట్టారు. వైసీపీ నిర్వహిస్తున్న పల్లెనిద్ర సమయంలో జెండా ఎగురవేశారు. ఈ జెండా తగులబెట్టి చిలకలపూడి పాపారావు పేరుతో ఉన్న జనసేన జెండా ఎగురవేశారు. అయితే రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఉన్న చిలకలపూడి పాపారావు త్వరలో జనసేన పార్టీలో చేరేందుకు నిర్ణయించారు. కానీ ఈ ఘటనతో తనకు సంబంధం లేదని పాపారావు ఎమ్మెల్యేకు స్పష్టత ఇచ్చారు. ఇదిలా ఉండగా తాజాగా లంకమ్మ మాన్యం లో వైసీపీ జెండా దిమ్మెను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. వైసీపీ టార్గెట్‌గా జరుగుతున్న ఘటనల వెనుక మాజీ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పాత్ర ఉందంటున్నారు ఎమ్మెల్యే సింహాద్రి రమేశ్ బాబు. నాలుగున్నర సంవత్సరాలుగా ప్రశాంతంగా ఉన్న అవనిగడ్డ నియోజకవర్గాన్ని గొడవల్లోకి నెడుతున్నారని మండిపడ్డారు. నాలుగు సంవత్సరాలుగా కనపడని బుద్ధప్రసాద్ ఇప్పుడు బయటకొచ్చి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బుద్ద ప్రసాద్ రెచ్చగొట్టే పనులు మానుకోవాలని వార్నింగ్ ఇచ్చారు. తెలుగుదేశం-జనసేన పార్టీల పొత్తు తర్వాత అవనిగడ్డ రాజకీయం మరింత వేడెక్కింది. అవనిగడ్డ లో జనసేన వారాహి యాత్ర సభ జరిగిన తర్వాత టీడీపీ దూకుడు పెంచింది. అటు వైసీపీ కూడా సామాజిక సాధికార యాత్ర ద్వారా తన సత్తా చాటింది. ఇలా అధికార ప్రతిపక్షాలు అవనిగడ్డలో గెలుపు లక్ష్యంగా ప్రణాళికలు రచిస్తున్నాయి. దీంతో గతంలో ఎప్పుడూ లేనివిధంగా అవనిగడ్డ రాజకీయాలు హాట్ హాట్ గా మారాయి.

## సుబ్బరామిరెడ్డి కంపెనీలు దివాళా...?



విశాఖపట్టణం, నవంబర్ 17, :టి.సుబ్బిరామిరెడ్డి.. తెలుగు నాట పరిచయం అక్కర్లేని పేరు. జాతీయ స్థాయిలో సైతం సినీ, రాజకీయ రంగాల్లో ఆయనది ప్రత్యేక స్థానం. ఆయన పొలిటికల్, సినీ సెలబ్రిటీలకు ఇచ్చే పార్టీలు అత్యంత ఖరీదైనవి. విశాఖ బీచ్ లో శివలింగాలతో చేసే అర్చనలు ఓ రేంజ్ లో ఉండేవి. అంతటి దర్పం కలిగిన సుబ్బిరామిరెడ్డి అనూహ్యంగా కింద పడిపోయారు. ఆర్థికంగా చితికిపోయినట్లు కథనాలు వస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. అప్పటికి,ఇప్పటికీ కాంగ్రెస్ లో ఉన్న నేతల్లో సుబ్బిరామిరెడ్డి ఒకరు. గాంధీ కుటుంబంతో మంచి అనుబంధమే ఉంది. అదే చనువుతో రాజ్యసభ సభ్యుడిగా సుదీర్ఘకాలం ప్రాతినిధ్యం వహించే అవకాశం కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. ఆపై కేంద్ర మంత్రిని కూడా చేసింది. స్వతహాగా పారిశ్రామికవేత్త అయిన సుబ్బిరామిరెడ్డిసేవా కార్యక్రమాల్లో సైతం ముందుండేవారు. సినీ రంగానికి దగ్గరగా గడిపేవారు. టాలీవుడ్, బాలీవుడ్ అని తేడా లేకుండా అందరికీ సుపరిచితులు. సుబ్బిరామి రెడ్డికి సంబంధించి ఈవెంట్ అంటే దానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉండేది. సెలబ్రిటీలు ఆసక్తి చూపేవారు. ఇక ఆయన నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు దేశవ్యాప్తంగా ఉన్న పేరు మోసిన స్వామిజీలు హాజరయ్యేవారు. అయితే అంతటి ఆర్థిక స్థితిమంతుడైన సుబ్బిరామిరెడ్డి.. ఇప్పుడు ఇబ్బందుల్లోకి వెళ్లారన్న వార్త ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం సుబ్బిరామిరెడ్డి కంపెనీలు దివాలా తీస్తున్నాయన్న వార్త తెలుగు నాట్ హల్ చల్ చేస్తోంది. ముఖ్యంగా ఆయన కుటుంబానికి చెందిన గాయత్రి ప్రాజెక్ట్స్ దాదాపు 6000 కోట్లకు దివాలా పిటిషన్ దాఖలు చేసింది. వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న 6000 కోట్లకు సంబంధించి రుణాలు చెల్లించడం లేదు. దీంతో బ్యాంకులు కంపెనీ లా ట్రిబ్యునల్ లో పిటిషన్ దాఖలు చేశాయి. గతంలో ఇదే అంశం తెరపైకి రాగా.. మొత్తం రుణాలు చెల్లించేందుకు గాయత్రి ప్రాజెక్ట్స్ సంస్థ అంగీకారం తెలిపింది. కానీ చెల్లింపులు మాత్రం చేయలేదు. బ్యాంక్ ఆఫ్ బరోడా, కెనరా బ్యాంక్ లు అప్పులు ఇచ్చాయి. అయితే దీనికి గాను తనఖాగా పెట్టుకున్న షేర్లను బ్యాంకులు నష్టానికి అమ్ముకోవాల్సి వచ్చింది. అయితే సుబ్బిరామిరెడ్డి కంపెనీలు ఎంత దివాలా తీశాయో.. ఒక్క ఉదాహరణతో తేలిపోతుంది. దివాలా ప్రక్రియ ప్రారంభానికి ముందే కంపెనీ రోల్స్ రాయిస్, ఆస్టన్ మార్టిన్ లాంటి ఖరీదైన ఆరు లగ్జరీ కార్లను అమ్మేసినట్లు పత్రాలు సృష్టించడం విశేషం. అది కూడా తక్కువ ధరకే అమ్మినట్లు తెలుస్తోంది. ఇలా అమ్మిన కార్ల ద్వారా వచ్చిన సొమ్మును కూడా కంపెనీకి జమ చేయలేదు. దీంతో ఎన్సీఎల్టీఈకి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. దీనిపై దర్యాప్తునకు సదరు సంస్థ ఆదేశించింది. సుబ్బిరామిరెడ్డి కంపెనీలకు ఈ పరిస్థితి వస్తుందని ఎవరూ ఊహించలేదు. ఈ కంపెనీల్లో సుబ్బిరామిరెడ్డి సతీమణి ఇందిరా రెడ్డి, కుమారుడు సందీప్ కుమార్ రెడ్డి కీలక స్థానాల్లో ఉన్నారు. దాదాపుగా 6000 కోట్లు నిరర్థక ఆస్తులుగా ఉన్నాయి. దివాలా ప్రక్రియ కొనసాగితే మాత్రం గాయత్రి ప్రాజెక్ట్స్ ఆస్తులన్నీ బ్యాంకర్లు స్వాధీనం చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీంతో ఎంత చరిత్ర కలిగిన సుబ్బిరామిరెడ్డికి ఈ పరిస్థితి రావడం ఏమిటని చాలామంది బాధపడుతున్నారు.

## ప్రయాణికుల భద్రతకు పెద్దపేట.. ఫైర్ సేఫ్టీ పై ప్రజలకు అవగాహన

ఎన్టీఆర్ : దక్షిణ మధ్య రైల్వే లో ప్రయాణిస్తున్న ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేస్తున్నట్లు విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఏ పాటిల్ తెలిపారు. విజయవాడ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైల్వేలో ఫైర్ సేఫ్టీ పై నిరంతరం ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అగ్ని ప్రమాదాల నివారణ, ప్రయాణికులలో అవగాహన పెంపొందించేందుకు దీపావళి సందర్భంగా డివిజన్లోని అన్ని రైల్వే స్టేషన్లో స్పెషల్ ఫైర్ సేఫ్టీ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రయాణికుల రద్దీని పర్యవేక్షించడానికి అన్ని ప్రధాన స్టేషన్ల లో ఆర్పీఎఫ్ బృందాలు, టికెట్ చెకింగ్ స్క్వాడ్ తో పాటు వివిధ విభాగాలకు చెందిన అధికారులు, ఇన్స్పెక్టర్లు ప్రత్యేకంగా నియమించామన్నారు. ప్రయాణికులు మండే, పేలుడు పదార్థాల రవాణాన్ని పరివేక్షించేందుకు డివిజనల్ వారీగా అధికారులు నియమించి నిరంతరం పర్యవేక్షించామన్నారు.




## నూజివీడు కు ముఖ్యమంత్రి హామీలు...

### నూజివీడు అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్ తోనే సాధ్యం: శాసనసభ్యులు మేకా ప్రతాప్ అప్పారావు



నూజివీడు, నవంబర్ 17, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడులో పట్టణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నూజివీడు శాసన సభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల క్రితం ఎన్నికలకు ముందు నూజివీడు భారీ బహిరంగ సభలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనేక హామీలు ఇచ్చారని, అయితే ఈ హామీలు అన్నీ అవుతాయా అనే భయం నాలో ఉండేదన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే హామీలను నెరవేర్చిన ఘనత మన ముఖ్యమంత్రి కే దక్కుతుదన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. నూజివీడు ప్రాంతం మెట్ట, అటవీ, పోరంబోకు భూములతో ఉందని, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి భూమిలేని పేదలకు వేలాది ఎకరాలు పంపిణీ చేశారు. ఇప్పుడు మళ్లీ ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదలకు పట్టాలు అందిస్తున్నారు. ఇటీవల నూజివీడు ప్రాంతంలో దాదాపు 40వేల మందికి వైఎస్సార్ రైతు భరోసా పథకం ద్వారా లబ్ధి చేకూరిందని, వేలాదిమందికి ముఖ్యమంత్రి ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడంతో పాటు ఇళ్లు కూడా కట్టిస్తున్నారన్నారు. రాష్ట్రంలో జగనన్న అమ్మవొడి, జగనన్న తోడు, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత, వైయస్సార్ వాహన మిత్ర తదితర పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కృష్ణానది నీటిని నూజివీడుకు తెచ్చి ప్రజల దాహార్తిని తీర్చారని, ఎం.ఆర్.అప్పారావు కాలనీలో 5000 ఇళ్లకు శంకుస్థాపన చేశారన్నారు. నూజివీడు ప్రాంతంలోని మున్సిపాలిటీ అభివృద్ధి, మ్యాంగో రైతుల కొరకు పల్ప్ యూనిట్ ఏర్పాటు, మెట్ట ప్రాంత రైతులకై చింతలపూడి ఎత్తుపోతాల పథకం నిర్మాణం అంశాలను సభ ముఖ్యంగా ముఖ్యమంత్రి జగన్ దృష్టి కి తీసుకుని వెళ్లారు. దీనిపై ముఖ్యమంత్రి స్పందిస్తూ నూజివీడు అభివృద్ధిలో వెనుకబడి ఉన్నదని దీనిని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. నూజివీడు మున్సిపాలిటీ అభివృద్ధికి మునిసిపాలిటీ పరిధిలో 16 వార్డు సచివాలయాలు ఉన్నాయని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం (జీజీఎంపీ) కింద ఒక్కో సచివాలయం పరిధిలో అభివృద్ధికి కోటి రూపాయలు మంజూరు చేస్తామన్నారు. నూజివీడు ప్రాంతంలోని మామిడి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రూ.275 కోట్లతో మామిడి గుజ్జు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు ఇప్పటికే సమగ్ర ప్రాజెక్టు నివేదికలను (డిపీఆర్) తయారు చేసి బ్యాంకులకు పంపించడం జరిగిందన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి యుద్ధ ప్రాతిపదిక పనులు పూర్తి చేసేందుకు చర్యలు చేపటతామని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి హామీలు ఇచ్చారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శనివారం 18, నవంబరు 2023

# అప్పుల, గొప్పల, డప్పుల ప్రభుత్వం!

ఆర్థిక అరాచకత్వంతో జగన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన అప్పుల ఫలితంగా వేగిరంగా ముంచుకొస్తున్న ఆర్థిక సంక్షోభం నుంచి రాష్ట్రం ఎలా బయటపడుతుందో ఆర్థిక నిపుణులకు కూడా అర్థం కావడం లేదు. ఇప్పటికే రాష్ట్ర అప్పు రూ.11లక్షల కోట్లకు చేరింది. మళ్ళీ అధికారంలోకి రావడం కోసం రూపొందించిన పథకాల కోసం అప్పులు తెచ్చి పంచిపెడుతూ ప్రజలిచ్చిన అధికారంతో ఆ ప్రజలకే శఠగోపం పెట్టారు. ఒక పక్కన పేద ప్రజలకు మేళ్లు చేస్తున్నామని గొప్పలు చెబుతూ మరో పక్క లక్షల కోట్లు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని కోలుకోకుండా చేసారు. రాష్ట్రం ఏర్పడిన దగ్గర నుంచి పాలించిన 16 మంది ముఖ్యమంత్రులు కలిసి రూ.3.5లక్షల కోట్లు అప్పు చేస్తే, ఈ నాలుగున్నరేళ్లలో జగన్‌రెడ్డి ఒక్కరే రూ.7.5లక్షల కోట్లు అప్పు చేశారు. ఈ అప్పుల భారమంతా పడేది ప్రజల పైనే. ఆదాయం పెంచి సంపద సృష్టించడం చేత కాలేదు. అప్పు చేయనిదే అడుగు తీసి అడుగు వెయ్యలేని పరిస్థితి. ప్రతి మంగళవారం అప్పుల వారం అయింది. ఆర్బీఐ ముందు భిక్షాందేహి అంటూ అప్పు కోసం నిలబడని వారం లేదు. కార్పొరేషన్ల ద్వారా తెచ్చిన కనిపించని అప్పులకు లెక్కలేదు. ప్రజలపై వివిధ రూపాల్లో బండెడు భారం మోపి బటన్ నొక్కుడు పేరుతో చిల్లర విదిలిస్తున్నారు. లక్షల కోట్ల అప్పులు తెస్తున్న జగన్ ప్రభుత్వం వాటిని ఆదాయం తెచ్చిపెట్టే పెట్టుబడుల కోసం ఉపయోగించలేదు. రాష్ట్రంలో అభివృద్ధి పనులు, పేదరిక నిర్మూలన కార్యక్రమాలు చేపట్టలేదు. పాత పథకాలకే పేర్లు మార్చి, అమలు తీరు మార్చి ప్రజలను మభ్యపెడుతున్నారు. బిల్లులు ఇవ్వడం లేదని కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు చేసుకొంటాం అంటున్నారు. అస్మదీయులైన కాంట్రాక్టర్లకు మాత్రమే బిల్లులు చెల్లిస్తున్నారు. నిధులు దారి మళ్లిస్తున్నారని పంచాయితీ సర్పంచులు గగ్గోలు పెడుతున్నారు. గతంలో ఎన్నడూలేనివిధంగా చెత్త పన్నుతో సహా రక రకాల పన్నులతో ప్రజల నడ్డి విరుస్తున్నారు. ప్రభుత్వం చేసిన అప్పులు తీర్చడం కోసం పన్నులు కడుతూ ప్రజలు ఆర్థికంగా చితికిపోతున్నారు. మద్యం భవిష్యత్ ఆదాయంపై అప్పులు తేవడానికి మద్యంపై ఏఆర్‌ఈటీ విధించి ఏడాదికి రూ.5000కోట్ల నుంచి రూ.6000కోట్లు వసూలు చేస్తున్నారు. పెట్రోలు, డీజిలుపై సెస్ పేరుతో ఏడాదికి రూ.750కోట్లు వసూలు చేస్తున్నారు. కర్ణాటక, తమిళనాడులో కంటే ఏపీలో లీటర్ పెట్రోలు, డీజిలు ధరలు 10 నుంచి 11 రూపాయలు అధికంగా వసూలు చేస్తున్నారు. నాలుగేళ్లలో మూడుసార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచి రూ.2000వేల కోట్లు, ఎనిమిదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి రూ.54వేల కోట్లు ప్రజలపై భారం వేశారు. చెత్త పన్ను పేరిట ప్రజలపై ఏడాదికి రూ.750కోట్ల భారం మోపారు. ఆస్తి పన్ను పెంపు ద్వారా ఏడాదికి రూ.2800 కోట్లకు పైగా వసూలు చేస్తున్నారు. గతంలో ఇంటి అద్దె విలువ ఆధారంగా ఇంటి పన్ను ఉండేది. ఇప్పుడు ఇంటి విలువ (రిజిస్ట్రేషన్ విలువ, నిర్మాణ విలువ)పై పన్ను విధించేలా చట్ట సవరణ చేశారు. గతంలో ఓ ఇంటికి రూ.600 పన్ను ఉంటే, ఇప్పుడు రూ.3800కు పెరిగింది. తాగునీరు, డ్రైనేజీ చార్జీలను 200 నుంచి 300 శాతం పెంచారు. ఏటా 7శాతం చొప్పున పెంచుతున్నారు. గత నాలుగున్నరేళ్లలో మూడుసార్లు భూముల మార్కెట్ విలువ పెంచారు. దీంతో ఆస్తి పన్ను, ఇంటి పన్ను పెరిగింది. మరుగుదొడ్ల పన్ను కూడా వసూలు చేస్తున్నారు. గతంలో ఎప్పుడో ప్రభుత్వాలు కట్టించిన ఇళ్లకు కూడా ఓటీఎస్ పేరుతో వసూలు చేస్తున్నారు. వాహనాల జీవిత పన్నును 3శాతం పెంచి ప్రజలపై రూ.400కోట్ల భారం వేశారు. అలాగే రవాణా వాహనాలపై త్రైమాసిక పన్నును 25శాతం మేర పెంచి రూ.250 కోట్ల భారం మోపారు. తామే సామాజిక న్యాయానికి ప్రతి రూపం అని పథకాల గురించి గొప్పలు చెప్పుకొంటున్నారు జగన్ రెడ్డి. కానీ ఆయన సామాజిక సాధికారత నేతి బీర చందమే అని అందరికీ తెలుసు. జగన్ గొప్పల సంక్షేమంపై పెడుతున్న ఖర్చు నాలుగేళ్లలోనే ఏకంగా రూ.13000కోట్లు తగ్గినట్లు సమాచారం. కానీ సీఎం జగన్, మంత్రులు ఒకే అబద్ధాన్ని పదేపదే చెప్తూ తమది సంక్షేమ ప్రభుత్వమని డప్పు కొట్టుకొంటున్నారు. బటన్ నొక్కుడు సభల్లో, అసెంబ్లీలో అవే అబద్ధాలు చెబుతున్నారు. ఇన్ని వేల కోట్లు అప్పు ఎందుకు చేస్తున్నారు అంటే సంక్షేమం కోసమని దబాయిస్తున్నారు. సంక్షేమం పేరుతో రెండున్నర లక్షల కోట్ల రూపాయలు పేదలకు పంచామని చెబుతున్నారు. తెచ్చిన రూ.7.5లక్షల కోట్ల అప్పుల్లో రెండున్నర లక్షల కోట్లు పోతే మిగిలిన రూ.5 లక్షల కోట్లు ఏమైనట్లు? ఎవరి జేబుల్లోకి వెళ్ళినట్లు? నేరుగా పేదల ఖాతాల్లోకి నగదు వేస్తున్నామని గొప్పలు చెబుతున్న జగన్‌రెడ్డి అందులో దాదాపు మూడో వంతు నిధులను మద్యం అమ్మకాల ద్వారా గుంజుతున్న విషయాన్ని గుర్తించాలి. మద్యపాన నిషేధం అమలు దేవుడెరుగు, ఊరూవాడా వైసీపీ కార్యకర్తలే బెల్టు షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నా పట్టించుకొనే నాథుడే లేదు. నాసిరకం మద్యంతో పచ్చని సంసారాలను, ఆరోగ్యాలను గుల్ల చెయ్యడం ఎటువంటి సంక్షేమమో జగన్ సమాధానం చెప్పాలి. ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ అధ్వాన్నమని, అప్పులపై వడ్డీలు చెల్లించేందుకు, రోజువారీ ఖర్చులకు అప్పుతెస్తున్నారని, అప్పు తీసుకొని పాత అప్పులు తీరుస్తున్నారని, ఆస్తులు సృష్టించకుండా రెవెన్యూ ఖర్చులకు వినియోగిస్తున్నారని కాగ్ తీవ్రంగా దుయ్యబట్టింది. రహస్య అప్పులతో ప్రమాదమని కూడా హెచ్చరించింది. అప్పులు అసలు, వడ్డీలు కలుపుకొని ఏడాదికి రూ.55,000%--% రూ.60,000 కోట్ల వరకు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొని ఉన్నది. మరో రెండేళ్లలో ఇది రూ.లక్ష కోట్లకు చేరుకున్నా ఆశ్చర్యం లేదని ఆర్థిక నిపుణులు అంటున్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక నాలుగున్నరేళ్ళలో చేసిన అప్పులపై శ్వేతపత్రం విడుదల చేసి, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని ప్రతిపక్ష తెలుగుదేశం డిమాండ్ చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోగా, గతం కంటే అప్పులు తక్కువ తెచ్చామని బుకాయిస్తున్నది. ఈ నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం రూ.8లక్షల కోట్లు అప్పులు తెచ్చినా ప్రభుత్వ ఆస్తులు ఒక్కటి కూడా పెరగలేదు. కొత్తగా ఒక్క పరిశ్రమ రాలేదు. కొత్తగా ఒక్క సాగు ప్రాజెక్టును నిర్మించలేదు. ఒక్క ఎకరం అదనంగా సాగులోకి తేలేదు. ఎన్ని వేల కోట్లు తెస్తున్నప్పటికీ ప్రతినెలా జీతాలు, పెన్షన్ల కోసం 20వ తేదీ వరకు ఉద్యోగులు ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొని ఉన్నది. పెండింగ్ బిల్లులకు సంబంధించి కోర్టుల్లో 3లక్షలకు పైగా పిటిషన్లు ఉన్నట్లు సమాచారం. ఆదాయం తగ్గడం, అప్పులు, లోటు పెరగడం రాష్ట్ర ఆర్థిక తిరోగమనానికి సంకేతాలు. పన్ను ఆదాయాలు కూడా గత ఏడాది మొదటి ఐదు నెలల్లో వచ్చినవి బడ్జెట్ అంచనాల్లో 35 శాతం కాగా, ఈ ఏడాది అవి 20.16 శాతానికి తగ్గిపోయాయని కాగ్ వెల్లడించింది. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్పొరేషన్ అప్పులు, పబ్లిక్ అకౌంట్ వివరాలు సమర్పించాలని కాగ్ లెక్కలేనన్నిసార్లు అడిగినా ప్రభుత్వం ఇవ్వడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం తెస్తున్న అప్పులకు సంబంధించి వివరణ కోరినా, ప్రభుత్వం స్పందించడం లేదని కాగ్ నివేదిక తెలిపింది. నాలుగున్నరేళ్ల నుంచి రాష్ట్ర ప్రభుత్వం కాగ్‌కి ఆ వివరాలు మాత్రం ఇవ్వడం లేదు. దీంతో కాగ్ తన నివేదికల్లో కార్పొరేషన్ అప్పులు, పబ్లిక్ అకౌంట్ వివరాల విభాగాన్ని ఖాళీగా ఉంచి, ప్రభుత్వం సమాధానం ఇవ్వకపోవడం వల్ల తాము ప్రచురించడంలేదని రాస్తోంది.

# అమానుష దాడుల్లో రక్తసిక్తమవుతున్న గాజా

గాజా మీద జరుగుతున్న ఇజ్రాయెల్ అమానుష దాడులకు ప్రపంచం విస్తుపోయింది. యూదులను కాన్సర్‌టేషన్ క్యాంపులలో పెట్టి, హిట్లర్ మారణహోమం చేసినప్పుడు ప్రపంచమంతా యూదులకు సానుభూతి చూపించింది. ఈనాడు అదే సానుభూతిని పాలస్తీనుల మీద చూపిస్తున్నారు. నిజానికి యూదుల మేధావులలో ప్రపంచాన్ని విజ్ఞానపరంగా మార్చినవారున్నారు. ప్రపంచ మొత్తం యూదుల మేథో ప్రభావానికి అనేక సందర్భాలలో గురైంది. ఇప్పుడైతే పాలస్తీనా అనుకూల ఆందోళనకారులు అమెరికా అధ్యక్షుడి అధికార నివాసం వైట్‌హౌజ్ గేట్లపై ఎరుపురంగు పెయింట్‌తో "యూదుల రాజ్యం వద్దు" అంటూ పెద్ద పెద్ద అక్షరాలను రాశారు. కాగా.... బంధీలను వెంటనే విడిపించాలని డిమాండ్ చేస్తూ టెల్ అవీవ్‌లో ఇజ్రాయెల్ పౌరులు భారీ ఆందోళనను నిర్వహించారు. ఇంకోవైపు గాజాలో మానవతా సాయానికి ఇజ్రాయెల్ ఆటంకాలను కలిగించడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు అంతర్జాతీయ నేర న్యాయస్థానం (ఐసీసీ) ప్రాసిక్యూటర్ కరీంఖాన్ వ్యాఖ్యానించారు. ఇకపోతే ఒబామా హమాస్ "క్రూరమైన దాడిని ఖండించాల్సిందే కాని ఇంతకు ముందు కూడా ఇజ్రాయేలు చేతులు శుభ్రంగా లేవుగా!" అని అన్నాడు. గాజాకు అయిన గాయాలు గురించి పాలస్తీనా పౌరుడు బిబీసితో ఏమంటున్నాడు అంటే "సురక్షితంగా వుండేందుకు మనం ఎక్కడికి వెళ్లాలి అని ప్రజలు అడగడం లేదు. మనం చనిపోయేటప్పటికి ఎక్కడ వుండాలి అని అడుగుతున్నారు". నిజం ఏమిటంటే ఇజ్రాయెల్ అంతరాత్మ కూడా ఈ భయానక స్థితికి చలించింది. ఆ స్థితిని వ్యక్తీకరించడం అంత తేలిగ్గా కనిపించకపోవచ్చు. హమాస్ కంటే ఎక్కువ అని కాదు, హమాస్‌తో సమానంగా అణచివేసే ప్రయత్నాలతో ఇజ్రాయెల్ ఏమీ సౌకర్యంగా వుండకపోవచ్చు. కనుక నెమ్మదిగా, కానీ స్థిరంగా మాటలను కూడబలుక్కుంటోంది. నిజానికి "హారెడ్జ్" ఇజ్రాయెల్‌లో పేరున్న వార్త పత్రిక. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి జరిగిన మరుసటి రోజు అనగా, అక్టోబర్ 8న తన సంపాదకీయ వ్యాసంలో... "దాడి వల్ల ఇజ్రాయెల్‌కు సంభవించిన విపత్తుకు బాధ్యత వహించవలసిన ఒకే ఒక వ్యక్తి 'బెంజమిన్‌నెతన్యాహూ' అని రాసింది. పాలస్తీనా ఉనికిని, హక్కులను నెతన్యాహూ విస్మరించారని ఆరోపించింది. 9వ తేదీన ఆ పత్రిక ప్రతీకార ఉద్యమాలకు యుద్ధనేరాలకు ఆస్కారం వుండొచ్చు" అని హెచ్చరించింది. ఆ పత్రిక వ్యాసకర్తగా అంతర్జాతీయ గుర్తింపు పొందిన గిడియన్ లేవీ 19వ తేదీన 'ఎనఫ్' (చాలు) అనే శీర్షికతో సంపాదకీయం పేజీలో రాసిన వ్యాసంలో "ఈ రక్తపాతాన్ని తక్షణం ఆపి తీరాలి. వినాశానికి హద్దులు వుంటాయి." ఇకపోతే ఆదివారం 1/11/2023న జరిగిన గాజా గాయాల దృశ్యాలు చూద్దాం. గాజలోని హృదయ విదారకరమైన దృశ్యాలు చూద్దాం...

కాల్పుల విరమణకు పలు దేశాలు చేస్తున్న విజ్ఞప్తులను బేఖాతరు చేస్తూ గాజాపై ఇజ్రాయెల్ బీకర దాడులను కొనసాగిస్తూనే వుంది. సెంట్రల్ గాజాలోని మాఘాజీ శరణార్థి శిబిరంపై ఆదివారం తెల్లవారుజామున జరిపిన బాంబు దాడుల్లో 40 మంది మృతి చెందారు. 34 మంది గాయపడ్డారు. మరణించిన వారిలో 8 మంది చిన్నారులు ఉన్నారు. ఇప్పటి దాకా జరిగిన ఘర్షణలో 9,700 మంది పాలస్తీనీయులు మరణించారు. తాత్కాలిక కాల్పుల విరమణకు అమెరికా విదేశాంగ మంత్రి అంటోనీ బింకెన్ చేసిన విజ్ఞప్తిని ఇజ్రాయెల్ తోసిపుచ్చింది. గాజాలో ఇళ్ల నుంచి 15 లక్షల మంది వలస వెళ్లారని ఐక్యరాజ్య సమితి వెల్లడించింది. ఇది మొత్తం ప్రజల్లో 70 శాతమని పేర్కొంది. వేల మంది ఇజ్రాయెల్ ఆందోళనకారులు శనివారం జెరూసలెంలోని ప్రధాని నెతన్యాహు ఇంటి ఎదుట నిరసనకు దిగారు. ప్రధాని రాజీనామా చేయాలని, బంధీలను విడిపించాలని డిమాండు చేశారు. ఇజ్రాయెల్ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ మంత్రి అమిహై ఎలియహూ రేడియోలో మాట్లాడుతూ... గాజాపై అణుబాంబు దాడి చేయాలని సూచించారు. అయితే దీనిని ప్రధాని నెతన్యాహు తోసిపుచ్చారు. మంత్రి వ్యాఖ్యలు వాస్తవానికి అనుగుణంగా లేవని స్పష్టం చేశారు. ఆయనను మంత్రివర్గం నుంచి సస్పెండ్ చేశారు. తమ దేశంలోని దక్షిణ ప్రాంతంలో రెండు కార్లపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసిందని ముగ్గురు పిల్లలు, ఒక మహిళ మరణించారని లెబనాన్ వెల్లడించింది. మరోవైపు హెజ్‌బొలా దాడిలో ఓ ఇజ్రాయెలీ మృతి చెందారు. గాజాలో వెంటనే కాల్పుల విరమణ పాటించాలని డిమాండ్ చేస్తూ అమెరికా రాజధాని వాషింగ్టన్‌లోని శ్వేతసౌధం ఎదుట శనివారం వేల మంది పాలస్తీనా అనుకూలురు ఆందోళనకు దిగారు. ఇజ్రాయెల్‌కు అమెరికా చేస్తున్న సాయాన్ని ఆపాలని కోరారు. గాజా రక్తసిక్తమవుతున్న తీరుకు నిరసనగా శ్వేతసౌధం గేటుకు ఎరుపు రంగు వేశారు. ఈ ఆందోళనలో దాదాపు 10 వేల మంది పాల్గొన్నారని అంచనా. జర్మనీలోని బెర్లిన్‌లోనూ ఆందోళనలు జరిగాయి. ఇజ్రాయెల్ దాడులను లండన్‌లోని యూదులు, అమెరికాలోని యూదులు ఖండించటం ఆశ్చర్యకరమైన విషయం. నిజానికి కారంచేడుపై, చుండూరుపై కమ్మ రెడ్లు దాడి చేసినప్పుడు కమ్మవారులో వున్న లౌకికవాదులు, రెడ్లలోవున్న లౌకికవాదులు కూడా ఖండించారు. కారంచేడులో, చుండూరులో దళితులక్కడ స్థిర నివాసులు. కమ్మవారు, రెడ్లు వలస వచ్చిన ఆయుధ దురాక్రమణదారులు. అయితే ఈ వలస వచ్చిన వారు దళితుల మీద దాడులు చేసినప్పుడు ప్రేక్షకులులా వున్న ఈ ప్రజాస్వామ్య వాదులు దాడులను పైపైన ఖండించారు. నిజానికి ఈ రోజున లండన్, అమెరికాలో వున్న యూదులు కూడా గాజాపై జరుగుతున్న విధ్వంస చర్యను కంటితుడుపు చర్యగా మనం భావించాలి. ఈ విధ్వంసం అక్టోబరు 19 నాటికే ఎంత దారుణంగా వుందో ప్రముఖ విదేశాంగ మాజీ కార్యదర్శి శ్యామ్ చరణ్ ఇలా విశ్లేషించారు. మనం ఇప్పుడు 20 లక్షల మందికి పైగా పాలస్తీనియన్లు నివసించే గాజా స్ట్రిప్‌లో ఒక పెద్ద మానవ విషాదం అంచున ఉన్నాము. గాజా ఉత్తర భాగంలో నివసించే ప్రజలను, ఆ ప్రాంతాన్ని ఖాళీ చేసి స్ట్రిప్ దక్షిణ భాగం వైపు వెళ్లాలని ఇజ్రాయెల్ రక్షణ దళాలు హెచ్చరించాయి. అయితే, ఇజ్రాయెల్ వైమానిక దాడులు, ఫిరంగి బాంబు దాడులు కొనసాగుతున్నందున, దక్షిణం వైపునకు వెళ్లడానికి కూడా సురక్షితమైన మార్గాలు లేవు. ఈజిప్టుకు వెళ్లే ఏకైక నిష్క్రమణ స్థానం రఫాహ్ చెక్‌పాయింట్ ద్వారా వెళుతుంది. దాన్ని కూడా మూసివేశారు. ఈజిప్ట్ కోరుకునే చివరి విషయం వేలాది పాలస్తీయన్ల వలసే. ఇజ్రాయెల్ దిగ్బంధనం వల్ల అత్యవసరంగా కావలసిన ఆహారం, నీరు, విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ఇవన్నీ ఇజ్రాయెల్ ద్వారానే వస్తాయి. ఇప్పటికే పనిచేస్తున్న ఆసుపత్రులు, క్లినిక్‌లలో వైద్య సామాగ్రి అయిపోయింది. అమెరికా జోక్యం వీటి సరఫరా పునఃప్రారంభానికి దారితీసింది. కానీ ఇది దక్షిణ గాజాకు మాత్రమే. గాయపడిన శత్రు జనాభాతో నిండివున్న గాజాను తాత్కాలికంగా తిరిగి ఆక్రమించడం కూడా ఇజ్రాయెల్ భద్రతను ఎలా మెరుగుపరుస్తుందో చెప్పడం కష్టం. ఇజ్రాయెల్, కీలకమైన అరబ్ దేశాల మధ్య సంబంధాలను సాధారణీకరించే ధోరణి ఇప్పుడు సవాలును ఎదుర్కొంటోంది. ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాల స్థాపన, రాయబార కార్యాలయాల మార్పిడికి దారి తీస్తుందని భావిస్తున్న కీలకమైన చర్చలను నిలిపివేస్తున్నట్లు సౌదీ అరేబియా ఇప్పటికే ప్రకటించింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన జీ20 శిఖరాగ్ర సమావేశంలో ఇజ్రాయెల్, దాని నౌకాశ్రయం హైఫాను కలుపుకొని ప్రకటించిన 'ఇండియా మిడిల్ ఈస్ట్ యూరోప్ ఎకనామిక్ కారిడార్' ఇప్పుడు సందిగ్ధంలో పడే అవకాశం ఉంది. ఇజ్రాయెల్ సైనిక కార్యకలాపాలు అమాయక పాలస్తీనియన్లను చంపడం, తీవ్రంగా గాయపర్చడం అనేది ఇప్పటికే అరబ్ వీధుల్లో ఆందోళన కలిగిస్తోంది. పైగా ఇజ్రాయెల్‌తో సామీప్యతను ప్రదర్శించడం ద్వారా అరబ్ పాలకులు తమ భద్రతకు హాని కలగాలని కోరుకోవడం లేదు. అమెరికా, యూరప్‌లోని గణనీయమైన అరబ్ డయాస్పోరాలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ముస్లిం మరియు ముస్లిమేతర ప్రజలలో కూడా ఆగ్రహావేశాలతో కూడిన ప్రదర్శనలు జరిగాయి. పాలస్తీనా సమస్యను అరబ్ రాజ్యాలతో సహా విశ్వాసం కోల్పోయిన ప్రభుత్వాలు కూడా పక్కన పెట్టేశాయి. ఇప్పుడు ఇదే ప్రాంతీయ ప్రపంచ రాజకీయాలకు కేంద్రం అవుతుంది. సరిగ్గా హమాస్ సాధించాలనుకున్నది ఇదే. శాంతి, శ్రేయస్సుతో కూడిన యుగానికి దారితీస్తూ, ఇజ్రాయెల్‌ను పశ్చిమాసియా రాజకీయ ప్రధాన స్రవంతిలోకి తీసుకురావాలనుకోడం అమెరికా మద్దతు కలిగిన ప్రాంతీయ ఒడంబడిక వైపు మొగ్గు చూపడం అనేది ఇప్పుడు సమాధి అయిపోయింది. ఇంకా చెప్పాలంటే పాలస్తీనా సమస్య ప్రస్తుతం స్తంభించిపోయింది. ఇది రివర్స్ కావచ్చు కూడా. ఇరాన్, లెబనాన్ కూడా ఘర్షణ కేంద్రాలుగా మారితే వివాదం మరింత



తీవ్రమయ్యే ప్రమాదం ఉంది. విస్తృత స్థాయి యుద్ధంగా మారితే మహా విపత్తు అవుతుంది. పౌరుల లక్ష్యాలపై హమాస్ ప్రారంభించిన భయంకరమైన ఉగ్రవాదుల దాడి అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ఇజ్రాయెల్‌కు సంఘీభావం తెలిపారు. అది ఇప్పుడు సముచితమే కానీ తదుపరి పరిణామాలకు ఒక కారకం అవసరం. గాజా స్ట్రిప్‌లో హమాస్‌పై జరిగిన దాడిలో పాలస్తీనా పౌరులకు జరిగిన తీవ్ర నష్టాన్ని కూడా అంగీకరించాలి. వారి హక్కులు ఇజ్రాయెల్ ప్రజలకు ఉన్నంత ముఖ్యమైనవి, బలమైనవి కూడా. అక్టోబరు 7న హమాస్ దళాలు ఇజ్రాయెల్‌లో నోవా ఫెస్టివల్‌పై దాడులు ప్రారంభించాయి. ఆకస్మాత్తుగా జరిగిన ఈ దాడుల నుంచి తేరుకుని ఇజ్రాయెల్ హమాస్ దళాలపై తిరగబడింది. హమాస్ అంతమే లక్ష్యంగా మెరుపుదాడులు చేస్తోంది. ఇరుపక్షాల వైపు దాడుల్లో ఇజ్రాయెల్‌లో సైనికులు, మహిళలు, చిన్నారులతో సహా 1,400 మందికిపైగా జనం మరణించారు. హమాస్ దళాల చేతికి దాదాపు 200 మంది ఇజ్రాయెల్ పౌరులు బందీలుగా చిక్కారు. ఈ విషయాన్ని యావత్ ప్రపంచం తెలుసుకోవాలి. గాజాలోని అనాగరిక ఉగ్ర మూకలే, అక్కడి ఆసుపత్రిపై దాడి చేశాయి. ఐడిఎఫ్ (ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్) కాదు. మా పిల్లలను అతి దారుణంగా హత్య చేసిన ఆ ఉగ్రవాదులు ఇప్పుడు వారి పిల్లలను కూడా చంపేస్తున్నారు' అని నెతన్యాహు ఆరోపించారు. అటు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్' కూడా ఇదే విషయాన్ని వెల్లడించింది. ఆసుపత్రి సమీపంలో పిఐజె మిలిటెంట్లు ప్రయోగించిన రాకెట్ గురితప్పి ఆసుపత్రిలో పేలుడు సంభవించిందని పేర్కొంది. ఇదిలా ఉండగా, ఆసుపత్రి పేలుడు ఘటనపై అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విషయం తెలియగానే తాను జోర్డాన్ రాజు అబ్దుల్లా 2, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహులతో మాట్లాడినట్లు తెలిపారు. మరోవైపు ఈ దాడి నేపథ్యంలో బైడెన్ జోర్డాన్ పర్యటన రద్దయింది. జోర్డాన్‌లో ఆయన అబ్దుల్లాతో పాటు ఈజిప్టు ప్రధాని ఎల్-సిసి, పాలస్తీనా అధ్యక్షుడు మహ్మూద్ అబ్బాస్ తదితరులతో భేటీ కావాల్సి ఉండగా, ఆ సమావేశం రద్దయినట్లు జోర్డాన్ విదేశాంగ మంత్రి తెలిపారు. ఇందుకు గల కారణాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. మరోవైపు బైడెన్ ఇప్పటికే ఇజ్రాయెల్ పర్యటన నిమిత్తం బయల్దేరారు. బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ కూడా ఈ వారం ఇజ్రాయెల్‌లో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ కొన్ని కథనాలు వెలువడ్డాయి. హమాస్ దాడిని ప్రత్యక్షంగా చూసిన కేరళ మహిళ తిరువనంతపురం, అక్టోబరు 17: కేరళకు చెందిన సబిత, మీరా మోహన్ ఇజ్రాయెల్‌లో కేర్‌గివర్లుగా పనిచేస్తున్నారు. ఇటీవల గాజా సరిహద్దుల్లోని నీర్ ఓజ్ అనే కిబుట్జ్‌లోకి హమాస్ మిలిటెంట్లు చొరబడి నరమేధానికి పాల్పడిన సమయంలో వారు అక్కడే విధి నిర్వహణలో ఉన్నారు. ఆ సమయంలో ప్రాణాలకు తెగించి వారు ఓ వృద్ధురాలిని హమాస్ దాడి నుంచి కాపాడగలిగారు. వారి ధైర్యాన్ని అభినందిస్తూ భారత్‌లోని ఇజ్రాయెల్ ఎంబసి తాజాగా తమ అధికారిక ఎక్స్ ఖాతాలో ఓ వీడియోను పోస్ట్ చేసింది. అనాడు వారు ఎదుర్కొన్న భయానక అనుభవాన్ని సబిత ఆ వీడియోలో గుర్తుచేసుకున్నారు. ఈ సరిహద్దు ప్రాంతంలో నేను మూడేళ్లుగా పనిచేస్తున్నా. ఎఎల్ఎస్ వ్యాధితో బాధపడుతున్న రాహేల్‌కు నేను, మీరా మోహన్ కేర్‌గివర్లుగా ఉన్నాం. ఆ రోజు అక్టోబరు 7న నేను నైట్ డ్యూటీలో ఉన్నా. ఉదయం 6.30 గంటలకు వెళ్లి పోవాల్సింది. సరిగ్గా అదే సమయంలో మాకు సైరన్లు వినిపించాయి. వెంటనే రహేల్‌ను తీసుకుని మేం సేఫ్టీ గదుల్లోకి పరిగెత్తాం. సైరన్ల మోత ఆగట్లేదు. బయట ఏం జరుగుతుందో తెలియదు. అప్పుడు రహేల్ కుమార్తె మాకు ఫోన్ చేసి పరిస్థితి చేయి దాటిపోయింది. ముందు, వెనుక డోర్లు లాక్ చేసుకోండి' అని చెప్పారు. వెంటనే మేం తలుపులు లాక్ చేసుకున్నాం. ఉదయం 7.30 గంటల సమయంలో ఉగ్రవాదులు మా ఇంట్లోకి చొరబడ్డారు. మేము ఉన్న గది తలుపులు తెరిచేందుకు ప్రయత్నించారు. మాకేం చేయాలో అర్థం కాలేదు. మళ్లీ రహేల్ కుమార్తెకు ఫోన్ చేశాం. డోర్‌ను గట్టిగా పట్టుకోండి. వదిలిపెట్టొద్దు' అని ఆమె చెప్పారు. మేం అలాగే చేశాం. గ్రిప్ పోకుండా ఉండేందుకు చెప్పులను కూడా తీసేశాం. బయట నుంచి ఉగ్రవాదులు మా గది తలుపు బద్దలుకొట్టేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారు. తుపాకీతో కాల్పులు కూడా జరిపారు' అని తెలిపారు. దాదాపు నాలుగున్నర గంటల పాటు మేం ఆ డోర్‌ను గట్టిగా పట్టుకునే ఉన్నాం. మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో మళ్లీ కాల్పుల చప్పుడు వినిపించింది. అప్పుడు షెములిక్ (ఆ ఇంటి యజమాని) వచ్చి ఇజ్రాయెల్ సైన్యం వచ్చిందని చెప్పారు. ఆయన బయటకెళ్లి చూసే సరికి అంతా ధ్వంసమై కనిపించింది. మా ఇంట్లో ఉగ్రవాదులు అన్నీ దోచుకెళ్లారు. మీరా పాస్‌పోర్ట్, నా ఎమర్జెన్సీ బ్యాగ్‌ను కూడా తీసుకెళ్లారు' సాధారణంగా సరిహద్దుల్లో ఉండే మాకు క్షిపణులు పడినప్పుడు సేఫ్టీ గదుల్లోకి వెళ్లి, పరిస్థితులు సద్దుమణిగాక బయటకు రావడం అలవాటే. అప్పుడు మా ఎమర్జెన్సీ బ్యాగులు తీసుకుని వెళ్తాం. అందులో మా డాక్యుమెంట్లన్నీ ఉంటాయి. కానీ ఇలాంటి ఉగ్రదాడిని వేం ఊహించలేదు. గాజా మీద జరుగుతున్న దాడులు ఇంకా కొనసాగడం ప్రపంచ శాంతికి భంగకరం. వీటన్నింటికి మతోన్మాద భావనలే ఇరుప్రక్కలకు మూలం. క్రైస్తవం పేరుతో ఇస్లాం పేరుతో ప్రపంచానికి అణు యుద్ధ ప్రమాదం పొంచి వుంది. అన్వయుధాల సృష్టికర్తలు కూడా యూదులే. యూదుల ఇస్లాం ఉగ్రవాదుల మతోన్మాద భావనను అమెరికా సామ్రాజ్యవాదం ఉపయుక్తం చేసుకుంటుంది. తెల్ల భవనం నెత్తుటి జల్లుకు మృధంగం వాయిస్తుంది. ప్రపంచంలోని మానవ హక్కుల పోరాట వాదులందరూ కలసి ఈ మతోన్మాద భావనలకు వ్యతిరేకంగా పోరాటం చేసి ప్రపంచానికి బౌద్ధ ధర్మ మార్గంలో శాంతి, సామరస్యం, సౌజన్యం, మానవత్వం రూపొందించాలి. ఆ మానవతా శాంతి చరిత్రలో భాగస్వాములవుదాం.

**డాక్టర్ కత్తి పద్మారావు.**

## ఈనెల 21న తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగే బీసీ సదస్సును జయప్రదం చేయండి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. నవంబర్ 17 (ప్రజా పాలన ప్రతినిధి.): ఈనెల 27వ తారీఖున తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగే బిసి సదస్సును జయప్రదం చేయాలి అంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు బీసీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ బీసీ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం టిడిపి బీసీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ నెల 21-11-2023వ తేదీన లినరసరావుపేట పట్టణం జమిందార్ ఫంక్షన్ హాల్ లో జరగబోయే బీసీలకు ప్రభుత్వ నమ్మకద్రోహంపై ఐక్య పోరాటంలి కార్యక్రమం గురించి పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు లిమున్నా రాంబాబులి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు ,మాజీ మంత్రివర్యులు ప్రత్తిపాటి పుల్లారావు , నరసరావుపేట ఇంచార్జి చదలవాడ అరవింద్ బాబు , జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అరవింద్ బాబు మాట్లాడుతూలి ఈ వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత బిసి ల పై అనేక దాడులు జరిగాయి అన్నారు. బిసి రిజర్వేషన్లు తగ్గించారని, బిసి లనే టార్గెట్ గా చేసుకుని వేధిస్తున్నారని, రేపు జరగబోయే బిసి సదస్సుకు పల్నాడు జిల్లా లోని బిసి సోదరులు అందరూ వెలాధిక పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.గుంటుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూలి ఈ నెల 21వ తేదీన అరవింద్ బాబు ఆధ్వర్యంలో జరగబోయే బిసి సదస్సు కి బిసి లలో ఉన్న అన్ని ఉపకులాల వారు, వివిధ పార్టీల వారు, ప్రజా సంఘాలు అందరూ పార్టీలకు అతీతంగా వేలాది సంఖలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత బిసి లను రాజకియంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, సామాజికంగా అణగదొక్కి సామాజిక బస్సు యాత్ర పేరుతో మళ్ళీ బిసి లని మోసం చేయటానికి ప్రజల్లోకి వస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్సులు వేల్పుల సింహాద్రి యాదవ్, తురక వీరస్వామి, రాష్ట్ర ఎచ్ ఆర్ డి సభ్యులు వల్లేపు నాగేశ్వరావు, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, గుర్రపుశాల రామకృష్ణ , రజక సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, తుపాకుల అప్పారావు దాసరి సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, సాంబశివరాజు , బట్రాజు సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్, జిల్లా బిసి సెల్ ప్రధాన కార్యదర్శి ఓర్సు ఆనంద్, తిరుమల కొండ నరసింహారావు నరసరావుపేట టిడిపి బీసీ సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ఓర్సు కోటేశ్వరరావు , మాచర్ల తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు తోరటి వెంకట్రావు , సత్తనపల్లి నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు, మరియు పల్నాడు జిల్లా సాధికార సమితి కన్వీనర్లు, సాధికార సమితి రాష్ట్ర నాయకులు పల్నాడు జిల్లా బీసీ సెల్ కమిటీ సభ్యులు, నియోజకవర్గ బీసీ సెల్ కమిటీ సభ్యులు మండల నాయకులు పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా నాయకర్ జన్మదిన వేడుకలు



నరసాపురం, నవంబర్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) :జనసేన పార్టీ రాష్ట్ర పిఏసి సభ్యుడు, రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ చైర్మన్, తెదేపా-జనసేన రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ జన్మదిన వేడుకలు శుక్రవారం పట్టణంలోని నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం వద్ద అత్యంత ఘనంగా, వేడుకగా నిర్వహించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావుతో పాటు జిల్లా నలుమూలల నుండి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జీలు, నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్, నరసాపురం నియోజకవర్గ తెదేపా నేతలు పొత్తూరి రామరాజు, కొవ్వలి రామ్మోహన్ నాయుడుతో పాటు తెదేపా శ్రేణులు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు తదితరులు తరలివచ్చి బొమ్మిడి నాయకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బొమ్మిడి నాయకర్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి పార్టీ నాయకులకు, అభిమానులకు తినిపించారు. తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు తరలివచ్చిన వివిధ పార్టీల నాయకులకు, కార్యకర్తలకు నాయకర్ కృతజ్ఞతలు తెలిపారు. జనసేన పార్టీ పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, చేగొండి సూర్యప్రకాష్, వేగేశ్న కనకరాజు సూరి, రెడ్డి అప్పల నాయుడు, పితాని బాలకృష్ణ, విడివాడ రామచంద్రరావు, పత్సమట్ల ధర్మరాజు, జుత్తుగ నాగరాజు, లోకం మాధవి, కొత్తపల్లి సుబ్బారాయుడు, ఎం.ఏ షరీఫ్, పొత్తూరి రామరాజు, కొవ్వలి రామ్మోహన్ నాయుడు, పెద్ద సంఖ్యలో రాష్ట్ర, నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## అభిమానుల ఆధ్వర్యంలో చాగంటి జన్మదిన వేడుకలు



నరసాపురం, నవంబర్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) : జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నరసాపురం నియోజకవర్గ సీనియర్ నాయకుడు, చాగంటి ఉమా నాయుడు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ(చిన్న) జన్మదిన వేడుకలను శుక్రవారం ఆయన అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాలలో చాగంటి మురళీకృష్ణ అభిమానులు కేకు కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సేవా కార్యక్రమాలలో భాగంగా చాగంటి మురళీకృష్ణ అభిమానులు పాల్గొని స్థానిక బస్టాండ్ వద్ద డొక్కా సీతమ్మ మొబైల్ క్యాంటీన్ ద్వారా పేదలకు అన్నదాన కార్యక్రమం, వృద్ధులకు వస్త్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు బోజనం ప్లేట్లు, గ్లాసులను పంపిణీ చేశారు.

## డయల్ యువర్ పోలీస్ కమీషనర్" కు 11 ఫిర్యాదులు



ప్రజాపాలన ప్రతినిధి,విజయవాడ : ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి శుక్రవారం జరిగే డయల్ యువర్ పోలీస్ కమీషనర్ కార్యక్రమంను ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించారు.ట్రాఫిక్ సమస్యల గురించి, అసాంఘిక శక్తుల గురించి, కుటుంబ కలహాలు గురించి, ఆర్థిక నేరాలు గురించి, స్థలం తగాదాల గురించి మొదలుగునవి మొత్తం 11 కాల్స్ చేయగా పోలీస్ కమీషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ యస్.హెచ్.ఓ.లతో మరియు ట్రాఫిక్ అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలను చట్టపరిధిలో పరిష్కరించే దిశగా ఆదేశాలు జారీ చేశారు.డయల్ యువర్ పోలీస్ కమిషనర్ కార్యక్రమం ద్వారా నేరుగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలకు సత్వర పరిష్కారం చేయుటకు మరియు పోలీసుల పట్ల విశ్వాసాన్ని కల్పించుటకు ఈ కార్యక్రమం దోహద పడుతుందని పోలీస్ కమిషనర్ అన్నారు

## సంస్కరణల పేరుతో విద్యారంగ వినాశకర విధానాలు అమలు

### యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ ఆరోపణ



ప్రజాపాలన ప్రతినిధి బద్వేల్ :పాలకులు సంస్కరణల పేరుతో విద్యారంగంలో వినాశకర విధానాలు అమలు చేస్తున్నారని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.ప్రసాద్ ఆరోపించారు. శుక్రవారం సాయంత్రం కడపలోని యుటిఎఫ్ భవన్లో జరిగిన యుటిఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా కె.ఎస్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నూతన జాతీయ విద్యా విధానం అమలు పేరుతో రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవో 117 వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది పాఠశాలలో మూసివేతకు గురయ్యాయని 11 వేల ఉపాధ్యాయ పోస్టులు రద్దయ్యాయని ఆయన పేర్కొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి తప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, అందులో భాగంగానే ఉపాధ్యాయుల ఏ ఒక్క సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. జూన్ మాసంలో ఉపాధ్యాయ బదిలీలు జరిగాయని, అప్పటినుండి క్యాడర్ స్ట్రెంత్ ఆప్డేషన్ పేరుతో 250 మంది ఉపాధ్యాయులకు ఐదు మాసాలుగా జీతాల చెల్లింపులు లేవన్నారు. జీతాల సమస్యలపై గత మూడు నెలలుగా విద్యాశాఖ, సి.ఎఫ్.ఎం.ఎస్ అధికారుల చుట్టూ తిరుగుతున్నా సమస్యను పరిష్కరించడం లేదన్నారు. మునిసిపల్ ఉపాధ్యాయులను విద్యాశాఖ పరిధిలోకి తెచ్చి ఏడాది కాలం ముగిసినా ఇప్పటివరకు వారి సర్వీసును విద్యాశాఖ నిర్ధారించలేదన్నారు. దీంతో మునిసిపల్ ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ జరగలేదన్నారు. గతంలో ఉన్న సర్వీస్ రూల్స్ ను అమలు చేసైనా అవసరమైన స్కూల్ అసిస్టెంట్, ప్రధానోపాధ్యాయ పోస్టులను సృష్టించాలన్నారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు రేషనలైజేషన్ నిర్వహించి వెంటనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యాశాఖ పరిధిలోకి వచ్చిన తర్వాత మున్సిపల్ ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ సమస్య కూడా పరిష్కారం కాలేదని, దీంతో మునిసిపల్ టీచర్ల ప్రావిడెంట్ ఫండ్ మినహాయింపులు చేపట్టలేక తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. మునిసిపల్ కమిషనర్ల వద్ద ఉన్న తమ పిఎఫ్ సొమ్మును సైతం డ్రా చేసుకోలేకపోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యాశాఖ వెంటనే స్పందించి మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డిసెంబర్ మాసంలో తగు కార్యాచరణ రూపొందించి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. డిసెంబర్ 9 మరియు 10 తేదీలలో ఏలూరు జిల్లాలో యుటిఎఫ్ 49వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు జరగనున్నాయని ఈ సమావేశాలలో విద్యారంగంలో పాలకులు చేపట్టిన సంస్కరణలపై చర్చిస్తామన్నారు. అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల హామీగా ఇచ్చిన సిపిఎస్ రద్దు, పాత పెన్షన్ అమలు విధానంపై మాట తప్పి జిపిఎస్ విధానాన్ని అమలు చేయడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. పాత పెన్షన్ అమలు కోసం కౌన్సిల్ సమావేశాల్లో పోరాట కార్యక్రమాన్ని రూపొందిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ ధ్యేయంగా కార్యాచరణ రూపొందించి పోరుబాటుకు పిలుపునిస్తామని ఆయన తెలిపారు. యుటిఎఫ్ ఆవిర్భవించి 50 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలను ప్రారంభించామని అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించడం తోపాటు సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు, సహాధ్యక్షుడు వై.రవికుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.ఓబుల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


























# న్యాయవాది కే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితే ఏమిటి..?

**టిడిపి లీగల్ సెల్ నాయకులు.**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. నవంబర్ 17 (ప్రజాపాలన ప్రతినిధి )న్యాయవాదికే రక్షణ లేకుండా పోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని తెలుగుదేశం పార్టీ లీగల్సేల్ నాయకులు అన్నారు.పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అద్యక్షులు జి.వి.ఆంజనేయులు లి మరియు నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జి అరవింద బాబు ఆదేశానుసారం.. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు లిపల్నాడు జిల్లా టీడీపీ లీగల్ సెల్ నాయకులు శుక్రవారంలి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా టీడీపీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి లిషేక్ అలీబాషలి మాట్లాడుతూ లినంద్యాల లో అడ్వకేట్ గా పనిచేస్తున్న మంద విజయకుమార్లి ను వైసీపీ రౌడీలు వారిని అసభ్యకరంగా దూషించి కొట్టిన వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాది కె రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితే ఏమిటి ప్రజలు అన్ని గమనిస్తున్నారు సరియైన సమయంలో బుద్ధి చెబుతారని అన్నారు. త్వరలోనే మన ప్రియతమ నాయకులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని అన్నారు. నరసరావుపేట నియోజకవర్గ లీగల్ సెల్ అద్యక్షులు లిచెన్ను పాటి నాగేశ్వరరావు గారు మరియు ప్రధాన కార్యదర్శి లిసీత రామాంజనేయులులి గార్లు మాట్లాడుతూ భూ ఆక్రమణల కు పిర్యాదు చేసారని %=×ూష్% క్రింద సమాచారాన్ని అడుగుతున్నారు ని ఇంటికి వెళ్లి చెప్పులతో కొట్టటం, ఒక మహిళ ను అడ్డుపెట్టుకొని అక్రమంగా %వష%.354 పెట్టటం, వారిపై దాడి చేయటం దుర్మార్గమని, ఈ దాడిని వారు తీవ్రం గా ఖండించారు దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ లిఅబ్బూరి ఏడుకొండలులి, పల్నాడు జిల్లా కార్యదర్శిలు లిపాశం కోటినాగయ్య , కృపానందంలి మాజీ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ లిజి కన్నారవులి పాల్గొన్నారు.

# నల్లపాటి ట్రస్ట్ ఆధ్వర్యంలో.. మెగా జాబ్ మేళా

**మొదటిరోజు జాబ్ మేలకు 350 మంది హాజరు.**




పల్నాడు జిల్లా నరసరావుపేట నవంబర్ 17 ప్రజా పాలన ప్రతినిధి.: నల్లపాటి ట్రస్ట్ వ్యవస్థాపకులు రామచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నల్లపాటి భరోసా కార్యక్రమం ద్వారా మేఘా జాబ్ నేలను నిర్వహించారు ఈ జాబ్ మేళా కార్యక్రమానికి 350 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు.నవంబరు 17 శుక్రవారం ఉదయం 8గం..కు నరసారావుపేటలోని ఎస్ఎస్ఎన్ కాలేజి ఆవరణలో నల్లపాటి ట్రస్ట్ వ్యవస్థాపకులు నల్లపాటి రామచంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నల్లపాటి భరోసా లో భాగంగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగకల్పన నిమిత్తం మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించటం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రత్తిపాటి పుల్లారావు ,జి.వి ఆంజనేయులు ,కేశినేని నాని ,బొడ్డపాటి పేరయ్య ,కపిలవాయి విజయకుమార్ ,లింగమనేని శివరాం ప్రసాద్ ,గోనుగుంట్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.ఈ జాబ్ మేళా నందు 22 కంపెనీలు పాల్గొని కంపెనీ ప్రతినిధులు ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూ లు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో దాదాపుగా 350 కి పైగా నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొన్నారు.
నవంబరు 18 శనివారం కూడా ఈ జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించబడును మరో 20 కంపెనీలు పాల్గొనబోతున్నాయి కావున నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

# మండల టిడిపి జనసేన పార్టీలు ఆత్మీయ సమావేశం



కారంపూడి... నవంబర్17..ప్రజాపాలన... ప్రతినిధి :టీడీపీ జనాసేన నాయకులు కలిసి కట్టుగా పనిచేసి ఎన్నికల్లో గెలుపుకోసం కృషి చేయాలి అని మాచర్ల నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి జూలకంటి బ్రహ్మా రెడ్డి అన్నారు.శుక్రవారం కారంపూడి లో జరిగిన తెలుగుదేశం , జనసేన పార్టీల ఆత్మీయ సమావేశం లో ఆయన మాట్లాడుతూ ఈ రెండు నెలలు రెండు పార్టీల కార్యకర్తలు ఐక్యంగా పని చేసి ఓట్ల మార్పులు ,చేర్పుల కార్యక్రమంలో అప్రమత్తం గా వ్యవహరించాలి అని కోరారు.వైసీపీ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తూ రెండు పార్టీ ల కార్యకర్తల మధ్య విద్వేషాలు సృష్టించే ప్రయత్నం చేసే పనిలో ఉంది అని అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మవద్దని కోరారు.రాష్ట్రంలో టీడీపీ జనసేన ప్రభుత్వం అధికారం లోకి రావడం తథ్యం అని కష్టపడిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం,గుర్తింపు ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త బుసా రామాంజనేయులు,జిల్లా కార్యదర్శి పులి హరి,ఇరుపార్టీల నాయకులు పంగులూరు అంజయ్య,ఉన్నం లక్ష్మీనారాయణ,పంగులూరు పుల్లయ్య,గోళ్ల సురేష్ యాదవ్,చప్పిడి రాము, కటీకల బాలకృష్ణ,మస్తాన్ జాని,కేసానుపల్లి కృష్ణబాబు,చిరుమమిళ్ళ శ్రీనివాసరావు,కొదారి ప్రభాకర్,తుపాకుల రత్తయ్య,బాలూ నాయక్, కాల్వ పేరయ్య,బొమ్మిన శేషగిరి,జాని బాషా, మహం కాలి శ్రీనివాసరావు,గోరంట్ల నాగేశ్వరరావు,పంగులూరు లక్ష్మయ్య, శెట్టి చెన్నకేశవ ,సావిత్రి,శశి,వంగూరి సుబ్బారావు,మామిడి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి: ప్రభుత్వ విప్, గ్రంధి



భీమవరం, నవంబర్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని చిన్నపాటి అనారోగ్య సమస్య ఎదురైబా నిర్లక్ష్యం వహించకుండా ప్రభుత్వ వైద్య సేవలను పొందాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. భీమవరం మండలం అనాకోడేరు గ్రామపంచాయతీ పరిధిలోని తుమ్మగొప్ప ప్రాంతానికి చెందిన నక్కా ప్రశాంతికి వైద్య సేవల నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల రూపాయల విలువైన ఎల్ఓసిని శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆమె బంధువు ఇస్సాక్ కు ఆయన అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే ప్రారంభ స్థాయిలోనే పరీక్షలు చేయించుకుంటే ఆ అనారోగ్య సమస్యలకు ఆది లోనే వైద్య సేవలు అందించి నయం చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్య భద్రతకు పూరిస్థాయిలో చర్యలు తీసుకోవడంవల్లనే నేడు ప్రభుత్వ వైద్యులు, కార్పొరేట్ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది కూడా ప్రజల ముందుకు వచ్చి వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో 3 వేల 500 వ్యాధులకు పైగా కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలోకి రాని వ్యాధులకు సైతం ముఖ్యమంత్రి సహాయనిధి కింద నిధులు మంజూరు చేసి వైద్యం అందే విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని ఆయన తెలిపారు.

# బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట నవంబర్ 17 ప్రజా పాలన ప్రతినిధి: ప ట్టణంలో 16వ వార్డు చెరువు బజారులో బాబు షూరి టీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ కోశాధికారి నియో జకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శ్రీ శ్రీరాం రాజగోపా ల్ తాతయ్య పాల్గొని ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేసి జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడు తూచంద్రబాబు తోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యమన్నారు. టిడిపి హాయంలోనే అన్ని వర్గాలకు న్యాయం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. తెలుగుదేశం అ ధికారం చేపట్టిన తర్వాత మేనిఫెస్టో ప్రకారం యువత కు ఉపాధి కల్పన, మహిళలకు సిలిండర్లు ఉచితం, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, పిల్లల భవిష్యత్తు వంటి అనేక కార్యక్రమాలు అమలు చేసి ప్రజలను కష్టాల నుంచి గట్టెక్కిస్తామన్నారుఈ కార్యక్రమంలో మేక వెం కటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, సంగెపు బుజ్జిబాబు, వే ముల రామకృష్ణ,పున్న ఉపేంద్ర, ఉత్తపల్లి వెంకటేశ్వ ర్లు, వేముల వెంకట్రావు, కంభం ఉదయ్, తమ్మిశెట్టి న రసింహారావు, మొగిలి శ్రీనివాసరావు, గంగదారి దేవి డ్ తదితరులు పాల్గొన్నారు.

# డొక్కా, నిమ్మకాయల, యర్రంకి సత్తెనపల్లిలో తిరిగే హక్కు లేదు: బొక్కా సంగీత రావు

సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: నేడు సత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలోని వైకాపా నేతలు చేస్తున్న పల్లె నిద్ర అదేవిధంగా వై నాట్ జగన్ అనేది అంత బూటకం అని సత్తెనపల్లి నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షుడు న్యాయవాది బొక్కా సంగీత రావు అన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలోని మంత్రి అంబటి రాంబాబు కి ఆదరణ లేక డొక్కాని ,నిమ్మకాయల యర్రం ని పక్కన పెట్టుకొని తిరగడం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. కన్నా లక్ష్మీనారాయణ రాకతో అంబటి రాంబాబు కి ఓటమి భయం పట్టుకుంది అని ఎద్దేవా చేశారు.తెలుగుదేశం పార్టీ పెట్టిన నాటి నుంచి మాదిగలు, యాదవులు తెలుగుదేశం తో ప్రయాణం చేశారు అని ఇప్పటికి దళితులు యాదవులు టీడీపీ తోనే ఉన్నారు అని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో పగటి వేశగాళ్ళు వస్తూ పోతూ ఉ ంటారు వారి మాటలు ఎవరు నమ్మకండి అండి నియోజకవర్గ ప్రజలకు తెలిపారు. అధికారంలోకి వస్తామని పల్లె నిద్రలో కలలు కంటూ ఊహల్లో వైకాపా నేతలు ఉన్నారు అని వైకాపా అధికారంలోకి రావడం జరగని పని అని తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తుల ఆదినారాయణ ఘాటుగా స్పందించారు .

# కలిసి ముందుకు వెళ్దాం... కాలకేయ ప్రభుత్వాన్ని కూలదోద్దాం

**నరసరావుపేటలో ఘనంగా టీడీపీ - జనసేన ఆత్మీయ సమావేశం**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 17( ప్రజా పాలన ప్రతినిధి.): తెలుగుదేశం,జనసేన కలయిక అనేది ప్రజాస్వామ్య పాలనకు నాంది పలికేలా ఉండాలని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-చర్ఫ్ డా.చదలవాడ అరవింద బాబు,జనసేన ఇన్-ఛార్జ్ సయ్యద్ జిలానీ పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు నియోజకవర్గంలో తెలుగుదేశం,జనసేన నాయకుల ఆత్మీయ సమావేశం నరసరావుపేట పట్టణంలోని జనసేన కార్యాలయం వద్ద నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి జనసేన కార్యాలయం వరకు భారీ ర్యాలీతో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు చేరుకున్నారు.జనసేన కార్యాలయం వద్ద ఇన్-ఛార్జ్ సయ్యద్ జిలని ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ రెడ్డి నాలుగేళ్ల పాలనలో నష్టపోని వర్గం లేదు,దగాకు గురవ్వని వ్యక్తి లేదున్నారు.ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ,తప్పుడు కేసులు,దాడులు,దుర్మార్గాలతో ప్రజల్ని భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు.ఇలాంటి ప్రభుత్వాన్ని కాలగర్భంలో కలిపి.. అసలు సిసలైన ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందామని డా??చదలవాడ అరవింద బాబు,సయ్యద్ జిలని పిలుపునిచ్చారు.తప్పుడు కేసులో చంద్రబాబును దాదాపు 53 రోజుల పాటు జైల్లో పెట్టినా...ప్రజల కోసం భరించారన్నారు. లగతంలో ఎన్నో కష్ట నష్టాలకోర్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుంటే.. నాలుగున్నరేళ్లలో జగన్ రెడ్డి మొత్తం నాశనం చేశాడని పేర్కొన్నారు.టీడీపీ - జనసేన నేతల మధ్య విభేధాలు సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నాడుని,జగన్ రెడ్డి కుట్రల్ని,కుతంత్రాలను ఎదురొడ్డి టీడీపీ - జనసేన ప్రజాప్రభుత్వ ఏర్పాటుకు కట్టుబడి పని చేయాలని డా.చదలవాడ,సయ్యద్ జిలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కడియాల వెంకటేశ్వ రావు ,గోనుగుంట్ల కోటేశ్వరరావు,నల్లపాటి రాము,జనసేన నాయకులు జీవీఎస్ ప్రసాద్,అద్రుఫ్,ఆనంద్ తదితరులు హాజరయ్యారు.

# నాగేంద్ర స్వామికి మల్లాది విష్ణు ప్రత్యేక పూజలు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆత్మవిశ్వాసం, మానసిక ప్రశాంతత కలుగుతుందని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గవర్నర్ పేటలోని వీర నాగేంద్ర స్వామి ఆలయాన్ని శుక్రవారం ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పుట్టలో ఆవుపాలు సమర్పించి నాగేంద్ర స్వామికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం మల్లాది విష్ణు మాట్లాడుతూ ప్రకృతిలోని చెట్టు, పుట్ట, నీరు, అగ్ని మొదలైన వాటిని పూజించడం అనాదిగా వస్తోందన్నారు. ముక్కంటికి కంఠాభరణంగా, శ్రీమహావిష్ణువికి శేషపాన్పుగా విరాజిల్లుతున్న నాగేంద్రుని భక్తిభావంతో పూజిస్తే సర్వరోగాలు పోయి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారతారనేది భక్తుల ప్రగాఢ నమ్మకమని తెలిపారు. నాగేంద్రుని కృపా కటాక్షంతో నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కాంక్షించారు. ఎమ్మెల్యే వెంట నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, భక్తులు ఉన్నారు.

# అభినందనీయుడు కొవ్వలి నాయుడు



నరసాపురం, నవంబర్ 17 (ప్రజాపాలన ప్రతినిధి) :సమాజంలో డబ్బు సంపాదించేవారు చాలా మంది ఉంటారని ఆ సంపాదించిన సొమ్మును సమాజ హితం కొరకు ఖర్చు చేసేవారు చాలా అరుదుగా ఉంటారని అలాంటి వారిలో కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ప్రథమ స్థానంలో నిలుస్తారని నరసాపురం నియోజకవర్గ కాపు సంఘ ప్రముఖులు పలువురు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తెలగా కళ్యాణ మండపంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కాపు సంఘ ప్రముఖులు డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు, చాగంటి సత్యనారాయణ, పప్పుల రామారావు, కోటిపల్లి వెంకటేశ్వరరావు, కోటిపల్లి దొరయ్యలు మాట్లాడుతూ స్థానిక తెలగా కళ్యాణ మండపం అభివృద్ధి కొరకు నిధుల సమీకరణకు కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి రామ్మోహన్ నాయుడును కలవగా ఆయన స్పందించి తన తల్లిదండ్రులు కొవ్వలి అయ్యన్న నాయుడు, కృష్ణవేణి దంపతుల జ్ఞాపకార్థం విడిది కేంద్రాన్ని నిర్మించి కోటిన్నర నిధులతో కళ్యాణ మండపాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి పనులు చేపట్టి కళ్యాణ మండపాన్ని ఏసీలతో పూర్తి స్థాయిలో ఆధునీకరించి ఈనెల 18వ తేదీ శనివారం ప్రారంభోత్సవానికి సిద్ధం చేసిన కొవ్వలి రామ్మోహన్ నాయుడు అభినందనీయుడని వారు కొనియాడారు. కేవలం కాపు సమాజానికే కాక కొవ్వలి ఫౌండేషన్ ద్వారా సమాజంలోని అన్ని వర్గాలకు రామ్మోహన్ నాయుడు అందిస్తున్న సేవలు అనితర సాధ్యమని కాపు సమాజం తరపున ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వారు అన్నారు. శనివారం కళ్యాణ మండప ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని, ఆదివారం కొవ్వలి రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కొవ్వలి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు అయ్యన్న నాయుడు, కృష్ణవేణి దంపతులకు, తెలగా కళ్యాణ మండపం అభివృద్ధికి తనకు అవకాశం కల్పించిన కళ్యాణ మండపం కార్యవర్గ సభ్యులకు, కాపు సంఘ పెద్దలకు, తన కష్టకాలంలో వెన్నంటి ఉండి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# సమాజాభివృద్ధికి సోపానాలే గ్రంథాలయాలు




మచిలీపట్నం నవంబర్ 17 ప్రజాపాలన: 56 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం అంతర్జాతీయ గుర్తింపు పొందిన సాహిత్య సంస్థ అయిన ఆంధ్ర సారస్వత సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది. సంస్థ ఉపాధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ సమాజాభివృద్ధికి సోపానాలే గ్రంథాలయాలని పేర్కొన్నారు. గ్రంథాలయాలు వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రంథాలయాల్లో జరగటం అభినందనీయమని అన్నారు. అతి తల్లిదండ్రులు విద్యార్థులను గ్రంథాలయాల కి అలవాటు చేయాలని బాలాజీ సూచించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లేడీ యాంప్తిల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఐనంపూడి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ విద్యారంగంలో గ్రంథాలయాల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు. ప్రతి విద్యార్థి తన విద్యాభ్యసన కాలంలో గ్రంథాలయాలను ఉపయోగించుకొని తమ విద్యాభివృద్ధికి బీజాలు వేసుకోవాలని అన్నారు. ప్రభుత్వపరంగా గ్రంథాలయాల అభివృద్ధికి నిధుల కేటాయింపు జరుగుతోందన్నారు. కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసిన ప్రముఖ కవి మేడిశెట్టి యోగేశ్వరరావు గ్రంథాలయాల ప్రాముఖ్యతపై స్వీయ కవితలను చదివి సభ్యులను అలరించారు. మరొక ఆత్మీయ అతిథి సీనియర్ పాత్రికేయులు ఉమ్మిటి విద్యాధర్ మాట్లాడుతూ ఎన్నో భాషల సంగమంగా గ్రంథాలయాలు విరాజిల్లుతున్నాయని భాషాభివృద్ధికి విజ్ఞానాభివృద్ధికి కూడా గ్రంథాలయం నెలవని అన్నారు. సభానంతరం అంబటిపూడి సుబ్రహ్మణ్యం గారు సాహిత్యం క్విజ్ ను నిర్వహించారు. క్విజ్ లో మచిలీపట్నంలోని వివిధ సాహిత్య సంస్థల ప్రతినిధులు కారుమూరి రాజేంద్రప్రసాద్, చలసాని పార్థసారథి, కొల్లూరి రామమోహనరావు, భవిష్య, అప్పినేడి పోతురాజు పాల్గొన్నారు. క్విజ్ లో గెలుపొందిన విజేతలకు ఆంధ్ర సారస్వత సమితి బహుమతులను అందజేసింది. ఈ కార్యక్రమములో న్యాయవాద నిపుణులు కొట్టె రఘురాం, ప్రభాకరరావు, రమణారావు,అడపా మురళి, సువర్ణ రాజు,కమ్మిలి విజయకుమార్, జొన్నల నాగరాజు, లావణ్య, శరణ్య, వన్నెంరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కేసీ కెనాల్‌లో ఇద్దరు విద్యార్థులు గల్లంతు

కర్నూలు : కర్నూలు నగరంలోని వినాయక ఘాట్ వద్ద కేసీ కెనాల్ లో



ఇవాళ ఇద్దరు విద్యార్థులు నీటిలో గల్లంతయ్యారు. విద్యార్థుల ఆచూకీ కోసం పోలీసులు ఘాట్ కు ఇరువైపులా గాలింపు చర్యలు చేపట్టారు. మూడో పట్టణ సీఐ మురళీధర్ రెడ్డి నేతృత్వంలో గాలింపు నిర్వహిస్తున్నారు. కలెక్టరేట్ వెనుక ఉన్న బుధవార పేట గాంధీ మెమోరియల్ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు ఎం.సాయి చరణ్, పవన్ కుమార్ లుగా గుర్తించారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి



గుడివాడ : భక్తిశ్రద్ధలతో నాగేంద్రస్వామికి పూజలు నిర్వహిస్తే ప్రజలు చల్లగా సుఖసంతోషలతో వర్ధిలుతారని భక్తుల విశ్వాషం అందుకే ప్రతి మహిళ భక్తురాలు పుట్టలో పాలుపోసి నాగంద్రస్వామికి ప్రతేక పూజలు చేయడం జరుగుతుందని పలువురు భక్తులు నమ్మకం. శుక్రవారం గుడివాడ నియోజకవర్గంలోని నందిమండలంలోని పోల్లుకొండ, గుడివాడ మండలంలోని బిల్లపాడు, రామనపూడి. పర్నాస, గుడ్లవల్లేరు మండలంలో అంగులూరు, విన్నకోట, వేమవరం, డోకిపర్రు, పట్టణంలోని ఎన్.టి.ఆర్ స్టేడియం సమీపంలో, పెద్దఎరుకపాడ్డులో, శివాలయాలలో, తదితర ప్రాంతాలలో ఉన్న పలు దేవస్దానాలలో మహిళభక్తులు పుట్టలో పాలుపోసి నాగుల చవితి పూజలు నిర్వహించారు. పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి దేవస్థానంలో తెల్లవారుజామునుండే భక్తులు క్యూలైన్లలో బారులు తీరారు. పుట్టలో పాలు పోస్తూ భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## రాష్ట్రస్థాయి రోలార్ స్కేటింగ్‌లో విశ్వభారతి విద్యార్ధులు ప్రతిభ



గుడివాడ : ఈ నెలలో జరిగిన రాష్ట్రస్థాయి రోలార్ స్కేటింగ్ ఫెడరేషన్‌లో విశ్వభారతి విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటిలకు ఎన్నికైనట్లు స్కూల్ చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ తెలిపారు. శుక్రవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని విశ్వభారతి విద్యాసంస్థలలో స్కూల్‌లో చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ అధ్వర్యంలో రాష్ట్రస్థాయి రోలార్ స్కేటింగ్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రోలార్ స్కేటింగ్ విభాగంలో ఎస్‌నాగశివాత్మక సర్ణంతో పాటు రజత పతకాన్ని సాధించడం జరిగిందన్నారు. ఎం.జిషితసావిత్రి రజత, పి.కౌషిక్‌సాయి స్వర్ణపతకం, కె.సాయివర్షిత స్వర్ణపతకాన్ని, ఎం.రోహన్ స్వర్ణ, ఆర్.కె విన్‌పాల్, రజత, కాంస్యపతకాన్ని, ఎం.ఉమమహేష్ కాంస్య, డి.ఆషిష్‌గాంధీ, కాంస్య, కె.శ్యామ్ రజత పతాకలను సాధిండం గర్వకరణన్నారు. కె.శ్యామ్, జి.గాయత్రిలో జరిగే జాతీయస్థాయి పోటిలకు అర్హత సాధించడం గర్వంగ ఉందన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రావి అధ్వర్యలో కోనసాగుతున్న బాబు షురిటి భవిషత్ గ్యారెంటి కార్యక్రమలు

గుడివాడ : మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అధ్వర్యంలో శుక్రవారం జనసేన నాయకులతో కలసి బాబు షురిటీ భవిషత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని 7వ వార్డులోని కొత్తపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా



రావి మాట్లాడుతూ చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ కలిసి ప్రకటించిన ఉమ్మడి కార్యాచరణను మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామ స్థాయిలో వార్డు స్థాయిలో కార్యకర్తలు అందరూ కలిసి పనిచేసి రాబోయే కాలంలో టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్ధిని గుడివాడలో గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, జనసేన పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, జనసేన పట్టణ ప్రధాన కార్యదర్శి సాయినరాజేష్, క్లస్టర్ ఇంచార్జ్ ముళ్ళపూడి రమేష్‌చౌదరి, నాయకలు తేనెల ఏడుకొండలు, కోసూరు ఆంజనేయులు, సాయిన నాని, మానుపాటి జేమ్స్, గుడివాడ విశ్వేశ్వరరావు, మొమ్ములేటి మంగారాజు, ఓలేటి రమేష్, కునుకు మోహన్, సుంకర వెంకట్, వాసా నవీన్, పిల్లా సాయికృష్ణ, కోనా వెంకటరమణ, మాకిన శివ, గోవాడ శివ, దాసు శ్యాంప్రసాద్, కోలవెన్ను గోపాలకృష్ణ, పొట్లూరి రమాదేవి, దారపురెడ్డి శేషు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ద్రోహి జగన్ రెడ్డి :మాజీఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ నవంబర్ 17 ప్రజా పాలన ప్రతినిధి: విజ యవాడ మాకినేని బసవపున్నయ్య ఫంక్షన్ హాల్ నం దు శుక్రవారం జరుగుచున్న “బీసీల రౌండ్ టేబుల్ కా న్ఫరెన్స్ కార్యక్రమానికి నందిగామ నియోజకకవర్గం నుంచి బయలుదేరిన జనసేన తెలుగుదేశం పార్టీ బీ సీ సెల్ నేతల వాహనాలను స్థానిక జనసేన – తెదేపా నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జం డా ఊపి వాహనాన్ని ప్రారంభింపజేశారు ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూవచ్చే ఎన్నికలలో బీసీలు అండగా ఉండి జనసేన తెలుగుదేశం పార్టీని గెలిపిం చడం తథ్యంఅని.వైసీపీ పార్టీని రాష్ట్ర ప్రజానీకం మ ట్టుపెట్టటానికి సిద్ధంగా ఉన్నారని జోష్యం పలికారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభి మానులు విరివిగా పాల్గొన్నారు

# గతంలో ఇళ్ళలో దొంగలు పడేవారు ఇప్పుడు ఓట్ల దొంగలు వచ్చారు

## మన పల్లెకు మన ఏలూరి కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి



పర్చూరు, నవంబర్ 17, ప్రజాపాలన : రైతాంగానికి నీరందించలేని దుస్థితిలో వైసీపీ ప్రభుత్వం పాలన సాగిస్తుందని, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శించారు. నియోజకవర్గ పరిధిలోని, దగ్గుబాడులో మన పల్లెకు మన ఏలూరి కార్యక్రమంలో భాగంగా, జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. తన ప్యాలెస్‌ను నింపుకోవడం కోసం, మద్యాన్ని వ్యాపారం గా మార్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనన్నారు. దేశంలో మద్యం వ్యాపారం చేసే ముఖ్యమంత్రిగా, జగన్ చరిత్రలో నిలుస్తున్నాడని ఎద్దేవా చేశారు. సహజ వనరులను కొల్లగొడుతూ, ఇసుక ధరలు పెంచి, అక్రమ వ్యాపారానికి, ముఖ్యమంత్రి శ్రీకారంచుట్టారని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్ధత, చేతగానితనంవల్ల, రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. రైతన్నలకి సమస్యలు తెచ్చిపెట్టే ముఖ్యమంత్రి, ఈ ప్రభుత్వం మనకు అవసరమా....అని ప్రశ్నించారు. వ్యవసాయంపై ఆధారపడిన ఈ ప్రాంతంలో, రైతులకు ప్రణాళికాబద్ధంగా, సాగునీరు అందించిన దాఖలాలు లేవన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సాగర్ కాలువను ఆధునికీ కరించి,ఒక ప్రణాళిక బద్ధంగా పంటల అవసరాలకనుగుణంగా,సాగునీరు అందించామని గుర్తు చేశారు. వ్యవసాయం మీద ఆధారపడి, రైతులు, కౌలు రైతులు ఎక్కువగా ఉన్న గ్రామం దగ్గుబాడు అన్నారు. దగ్గుబాడు అభివృద్ధి బాధ్యత తనదేనని, వచ్చే మన ప్రభుత్వంలో,అన్ని వర్గాల అభ్యున్నతికి, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కులం, మతం, ప్రాంతం పేర్లు చెప్పి మరొక్క ఛాన్స్ అని అడుగుతారనీ, అప్రమత్తంగా ఉండాలని విజ్ఞతతో, అభివృద్ధి చేసిన వారికే ఓటేయాలన్నారు. అబద్దాలతో అధికారంలోకి వచ్చిన ఈ ముఖ్యమంత్రి, నాలుగున్నర సంవత్సరాల కాలంలో, పదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచాడన్నారు. రెండున్నర నుండి మూడు రూపాయలకు వచ్చే, విద్యుత్ ప్యాకేజీ అగ్రిమెంట్లను రద్దు చేయించి, మళ్ళీ 15 నుండి 20 రూపాయలకు కొనడం వల్ల, ఈ సర్‌ఛార్జీలు ఇంతలా పెరిగి, సామాన్యులపై విద్యుత్‌చార్జీల పెనుభారం మోపా డన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే, బాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో భాగంగా, ప్రతి రైతుకి, కౌలు రైతుకి వ్యవ సాయ పెట్టుబడి కింద, రు.20వేల ఆర్థిక సహాయం, ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే, అంతమందికి 15వేల రూపాయలు, మహాశక్తి పథ కం కింద, అర్హులైన ప్రతి మహిళకు 18 వేల రూపాయలు, ఏటా అందిస్తాం అన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని తెలిపారు. ప్రజలందరినీ కంటికి రెప్పలా కాపాడుకునే, తెలుగుదేశంపార్టీని మనం జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడైతే 2019లో అభివృద్ధి ఆగిపోయిందో, అక్కడి నుండే తిరిగి మన అభివృద్ధి కార్యక్రమాలన్నింటినీ కొనసాగిస్తామని, ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. గతంలో ఎప్పుడైనా ఇళ్లలో దొంగలు పడేవారు. ఇప్పుడు గ్రామాల్లో దొంగలు (ఓట్ల దొంగలు) పడుతున్నారన్నారు. అక్రమంగా బ్రతికున్న వారి ని చనిపోయినట్లుగా పెట్టి, ఓట్లు తీసేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇంకా చాలా చోట్ల ఇలాగే ఫారం 7లు పెట్టారన్నారు. ఇందులో ఉన్న వారందరి మెడకు ఉచ్చు బిగుస్తుందని, తీగ లాగాం.., డొంకంతా కదులుతుందన్నారు. ఇప్పటికే ముగ్గురు ఎస్ఐలు, ఒక సీఐ సస్పెండ్ అయ్యారన్నారు. 12మంది బిఎల్వోలకు షోకాజు నోటీసులు ఇచ్చారన్నారు. పోలీస్ స్టేషన్లో ఇప్పటికే 14 ఎఫ్ఐఆర్ లు నమోదయ్యాయని, 159 మంది ఇందులో ఉన్నారని, 30మంది పై చర్యలు తీసుకున్నారని, ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని, 1300 మంది ఈ దొంగతనానికి, తమ సహాయసహకారాలు అందజేశారని, ఇది సైబర్ క్రైమ్ కింద అతి పెద్దనేరమన్నారు. అంతేకాకుండా ఫేక్ సిమ్ కార్డ్ రాకెట్ కూడా, వీళ్లకు వర్తి స్తుందని, ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఒక్క ఓటు కూడా పోనివ్వకుండా, మన శక్తివంచన లేకుండా పోరాడుతామన్నారు. గ్రామం లో ఇంటింటికి తిరుగుతూ,ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, భవిష్యత్తులో సమస్యల పరిష్కారానికి, హామీ ఇస్తూ ముందుకు సాగారు. తెలుగు దేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజలను చైతన్యవంతం చేశారు. తొలుత ఓరుగంటి కనక నాగవరప్పమ్మ ఆలయంలో, ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు ఎమ్మెల్యే ఏలూరికి అడుగడుగున బ్రహ్మరథం పట్టారు.

# సహకార రంగానికి విశేష ప్రాధాన్యతనిస్తున్న కేంద్ర ప్రభుత్వం

**సహకార శాఖ బాపట్ల జిల్లా ఆడిట్ అధికారి కె.యలమందరావు**

**అత్యంత ఘనంగా అఖిల భారత సహకార వారోత్సవాలు**

**రైతాంగ శ్రేయస్సుకై సహకారం అందిస్తున్న పిడిసిసి బ్యాంక్**

**చీరాల పిడిసిసి బ్యాంక్ రైతులకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయం**



చీరాల, నవంబర్ 17, ప్రజాపాలన : ప్రపంచవ్యాప్తంగా వ్యాపించి ఉన్న, సహకార రంగానికి కేంద్ర ప్రభుత్వం విశేష ప్రాధాన్యతనిస్తుందని, రైతాంగ శ్రేయస్సుకై, వారి అభ్యున్నతికై, చీరాల పిడిసిసిబ్యాంకు వారు, ఇతోధికంగా అందిస్తున్న సహకారం, సేవలు ప్రశంసనీయమని, సహ కార శాఖ బాపట్లజిల్లా ఆడిట్ అధికారి కె.యలమందరావు అన్నారు. ఈ నెల 14వ తేదీ నుండి, అత్యంత ఘనంగా నిర్వహిస్తున్న 70వ అఖిల భారత సహకార వారోత్సవాలలో భాగంగా, చీరాల పిడిసిసి బ్యాంక్ మేనేజర్ టి.ఎస్.వాసుదేవసింగ్ అధ్యక్షతన, చీరాల పిడిసిసి బ్యాంక్ ఆవరణలో జరిగిన సమావేశంలో, ముఖ్యఅతిథిగా యలమందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యలమందరావు మాట్లాడుతూ, సహకార రంగ విశిష్టతను వివరిస్తూ, చీరాల పిడిసిసిబ్యాంకు ప్రజలకు, ప్రత్యేకించి రైతులకు అందజేస్తున్న సేవలను ప్రశంసిస్తూ, బ్యాంక్ అభివృద్ధికి, మంచి పేరు తీసుకు వచ్చేందుకు, మేనేజర్ వాసుదేవసింగ్ చేస్తున్న కృషిని అభినందించారు. సహకార సమాఖ్య ఖాతాల గురించి, రైతులకు బ్యాంకు అందజేస్తున్న సేవల గురించి, మేనేజర్ వాసుదేవ సింగ్ వివరించారు. ఆడిట్ ఆఫీస్ సూపరింటెండెంట్ బి.కోటి వీరయ్య మాట్లాడుతూ, సహ కార సూత్రాలు, సహకార రంగ ఆవశ్యకత, సహకార వారోత్సవాల ఆవశ్యకత గురించి వివరించారు. అతిధులను బ్యాంకు ప్రతినిధులు మర్యా దపూర్వకంగా, అత్యంత ఘనంగా సన్మానించారు. తొలుత జెండా ఆవిష్కరణ, సహకార శాఖ తయారు పరిచిన సహకార ప్రతిజ్ఞ చేశారు. కార్య క్రమంలో సహకారశాఖ బాపట్ల జిల్లా ఆడిట్ అధికారి కె.యలమందరావు, ఆడిట్ ఆఫీస్ సూపరింటెండెంట్ బి. కోటివీరయ్య, చీరాల పిడిసిసి బ్యాంక్ మేనేజర్ టి.ఎస్.వాసుదేవసింగ్, చీరాల ఆర్.ఓ.ఆఫీస్ చీఫ్ మేనేజర్ ఎం.యుశ్వేశ్వరరావు, చీరాల సబ్ డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీస్ సూపరింటెండెంట్ బి.సుధాకర్, చీరాల పిఎసిఎస్ చైర్ పర్సన్ బోయిన కేశవులు, పందిళ్ళపల్లి పిఎసిఎస్ చైర్ పర్సన్ పల్లప్రోలు శ్రీనివాసరావు, చీరాల పిడిసిసి బ్యాంకు సూపర్ వైజర్ ఎస్.భవాని, పర్చూరు పిడిసిసి బ్యాంక్ సూపర్ వైజర్ కె.శ్రీనివాసరావు, సహకార శాఖ, పిడిసిసిబ్యాంక్, సహకార సంఘాల సి.ఇ.ఓ.లు, సిబ్బంది, ఎస్.హెచ్.జి., జే.ఎల్.జి.గ్రూపుల సభ్యులు, చీరాల మున్సిపల్ ఆఫీస్ ఆర్.పి.లు, రైతులు తదితరు లు పాల్గొన్నారు.

## 19వ వార్డు అనాసాగరాన్ని పరిశీలించిన కమిషనర్ జయరాం



నందిగామ నవంబర్ 17 ప్రజా పాలన ప్రతినిధిపట్ట ణశివారు 19వ వార్డు అయిన అనాసాగరాన్ని మున్సి పల్ కమిషనర్ జయరాం ఆకస్మికంగా తనిఖీ చేపట్టా రు దీనిలో భాగంగా రోడ్డు ప్రక్కనే ఉన్న ఓపెన్ జిమ్ ను ఆయన నిశితంగా పరిశీలించారు ఆ పరిసర ప్రాం తాన్ని పరిశుభ్రంగా ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు మురుకు కాలువలు పూడికతీత సక్రమంగా తీశా రా లేదని పరిశీలించి బ్లీచింగ్ పౌడర్ ను చల్లించారు దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ నిర్వహించారు చెత్త సేకరణ సరిగ్గా జరుగుతుందా లేదని అక్కడున్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నా రు

## కుమారదేవంలో పెను విషాదం మిగిల్చిన అగ్నిప్రమాదం



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు:తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం కుమారదేవం లో శుక్రవారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ వలన ఘోర అగ్నిప్రమాదం సంభవించింది,ఈ ప్రమాదం జరిగిన సమయంలో కుటుంబ సభ్యులు ఇంట్లో లేకపోవడంతో ప్రాణ నష్టం జరగలేదు, కుటుంబ యజమాని పెరుగు వెంకటేశ్వర్లు,దుర్గ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఈయన కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నారు, భార్యకు మాటలురావు,వీరికి రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి, కట్టుబట్టలతో నడిరోడ్డుపై నిలిచారు,సుమారు 2లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిందని అన్నారు, భార్య పిల్లలు కన్నీరు పర్యంతమయ్యారు ,సకాలంలో చుట్టుప్రక్కల వారు నీళ్లు చల్లి మంటలను ఆర్పే ప్రయత్నాలు చేసారు,కానీ ఫలితం లేకపోయింది,కొవ్వూరు నుండి సకాలం లో వచ్చిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపుచేసి ఆర్పారు,విషయం తెలుసుకున్న వై.సి.పి నాయకులు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు, గోలి శ్రీనివాస్ మాట్లాడుతూ భాదితులకు జరిగిన నష్టానికి ప్రభుత్వం తో మాట్లాడి ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు,కాసాని దుర్గారావు బాధితులకు పార్టీ తరుపున నూతన వస్త్రాలు కొని ప్రస్తుతం వుండటానికి తాత్కాలిక వసతి ఏర్పాట్లు చేస్తానని అన్నారు,బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఉపసర్పంచి గద్దే రామకృష్ణమరియూ వాలంటీర్ ధనలక్ష్మి ఉన్నారు.


## స్వచ్ఛభారత్ కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయించాలి



బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి : బద్వేల్ మండలంలో పది పంచాయతీలలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయించాలని సిపిఐ ఆధ్వర్యంలో బద్వేలు మండల తాహశిల్దారు కు వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా సిపిఐ బద్వేలు మండల కార్యదర్శి నాగదాసరి ఇమ్మానుయేలు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులు అట్టడుగు వర్గాలకు చెందిన వారిని వారు పేర్కొన్నారు, చాలీచాలని జీతాలతో కుటుంబంలో సంఖ్య పెరుగుతూ దుర్భరమైన జీవితం గడుపుతున్నారని వారు అన్నారు, బద్వేల్ మండలంలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికులకు ఇంటి స్థలాలు కేటాయించి ప్రభుత్వం ఆ కుటుంబాలను ఆదుకోవాలని వారు తెలిపారు అంతేకాకుండా గత రెండు సంవత్సరాలుగా వారికి జీతాలు అందాక కుటుంబం గడవక ఆ కుటుంబాలు అల్లాడిపోతున్నాయని వారుఆవేదన వ్యక్తం చేశారు, రాష్ట్ర ప్రభుత్వం 6000 జీతం నుండి పదివేల జీతం ఇవ్వాలని జీవో అమలు చేసినప్పటికీ అది కింది స్థాయిలో అమలు కావడం లేదని వారు తెలిపారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్మికులను గుర్తించి వారికి జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని అలాగే ఆ పేద కుటుంబాలకు ఇంటి స్థలాలు కేటాయించాలని వారు తెలిపారు,ఈ కార్యక్రమంలో నాయకులు . ఆనందరావు ఓబయ్య లక్ష్మణ్ గోపాల్ స్వచ్ఛభారత్ కార్మికులు పాల్గొన్నారు.

# సినిమాస్కోప్

## 20 నుంచి "సలార్" యూఎస్ బుకింగ్స్ మొదలు.!




పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్ లో తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రం "సలార్" కోసం అందరికీ తెలిసిందే. ఎన్నో అంచనాలు నడుమ రిలీజ్ కి సిద్ధం అవుతున్న ఈ చిత్రం పట్ల ఒక్క ఇండియా లోనే కాకుండా యూఎస్ మార్కెట్ లో కూడా సెన్సేషనల్ హైప్ నెలకొంది. మరి ఈ చిత్రాన్ని అయితే మేకర్స్ గ్రాండ్ గా యూఎస్ లో రిలీజ్ ప్లాన్ చేస్తుండగా లేటెస్ట్ గా అయితే మేకర్స్ ఈ చిత్రం బుకింగ్స్ పై మళ్ళీ సాలిడ్ అప్డేట్ ని అందించారు. దీనితో ఈ చిత్రం బుకింగ్స్ నార్త్ అమెరికాలో ఈ నవంబర్ 20 నుంచి ఫుల్ ఫ్లెడ్జ్ గా ఓపెన్ చేస్తున్నట్టుగా సలార్ నుంచి క్రేజీ యాక్షన్ పోస్టర్ తో కన్ఫర్మ్ చేశారు. ఇక మళ్ళీ యూఎస్ లో అయితే ఆరోజు నుంచి సలార్ ర్యాంపేజ్ స్టార్ట్ అవుతుంది అని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా హొంబళే ఫిల్మ్స్ వారు నిర్మాణం వహిస్తున్నారు.

## ఇది నిజమైతే.. సాయి పల్లవి రేంజ్ ఎక్కడికో..



చేసింది చాలా తక్కువ సినిమాలే అయినప్పటికీ కూడా సాయి పల్లవి తనకంటూ ఒక ప్రత్యేకమైన బ్రాండ్ ఇమేజ్ ను క్రియేట్ చేసుకుంది. ఇక చేసేది చిన్న సినిమానా పెద్ద సినిమానా అని తేడా లేకుండా ఆమె పాత్రలు సెలెక్ట్ చేసుకుంటున్న విధానంతోనే నటనపై ఎంత ఆసక్తిగా ఉందో అర్థం చేసుకోవచ్చు. క్యారెక్టర్ నచ్చితే రెమ్యునరేషన్ తక్కువైనా సరే చేయడానికి సిద్ధంగా ఉండేవారిలో సాయి పల్లవి ఒకరు. ఇక ఈ టాలెంటెడ్ నటీమణి మీడియం రేంజ్ హీరోలతో సినిమాలు బాగానే చేస్తుంది కానీ అంతకుమించి అనేలా మరొక రేంజ్ లో అయితే ఇప్పటివరకు అవకాశాలు అందుకోలేకపోయింది ఆమె టాలెంట్ ను కరెక్ట్ గా వాడుకుంటే పెద్ద రేంజ్ సినిమాలకు తప్పకుండా ఉపయోగపడుతుంది అని ఫాన్స్ లో ఒక నమ్మకం అయితే ఉంది. ఇక ప్రస్తుతం ఆమె కెరీర్ ను మలుపు తిప్పే మరొక అద్భుతమైన అవకాశం రాబోతున్నట్లుగా ఇండస్ట్రీలో కూడా ఒక టాక్ అయితే వినిపిస్తోంది. ఆమె మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ్ తో జోడి కట్టబోతున్నట్లుగా ప్రస్తుతం ఒక టాక్ వైరల్ అవుతుంది. ఇది ఎంతవరకు నిజమనే విషయంలో ఇంకా ఎలాంటి క్లారిటీ రాలేదు. కానీ ఒకవేళ ఇది నిజమైతే ఆమె రేంజ్ పెరిగినట్లే. దర్శకుడు బుచ్చిబాబు తన తదుపరి సినిమాను మెగా పవర్ స్టార్ రాంచరణ్ తో చేయబోతున్నాడు. RC 16 గా రానున్న ఆ సినిమా పిరియాడిక్ స్పోర్ట్స్ డ్రామాగా ఉండబోతున్నట్లుగా తెలుస్తోంది. విలేజ్ నేపథ్యంలో మొత్తం 1980 కాలం నాటి పరిస్థితులను దర్శకుడు హైలెట్ చేయబోతున్నాడట అందులో స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ కూడా ఆసక్తిగా ఉండబోతుందట. ఇక హీరోయిన్ పాత్ర కోసం సాయి పల్లవిని మొదటి ఆప్షన్ గా సెలెక్ట్ చేసుకున్నట్లుగా తెలుస్తోంది. కానీ స్థాయి పల్లవి పేరు కూడా చర్చల్లోకి వచ్చినట్లు సమాచారం. ఒకవేళ ఆ ఆఫర్ ఆమెకు దక్కినట్లయితే పాన్ ఇండియా రేంజ్ లో తన టాలెంట్ నిరూపించుకునే అవకాశం ఉంటుంది.


తప్పకుండా దర్శకుడు బుచ్చిబాబు హీరోయిన్ పాత్రకు ప్రాధాన్యత ఉండాలనే కథను రాసుకుని ఉంటాడు. కాబట్టి సాయి పల్లవి లాంటి హీరోయిన్ ను తీసుకోవడం ఉంటే తెరపై మినిమం కంటెంట్ ఉంటుంది అని చెప్పవచ్చు. మరి ఈ టాక్ ప్రకారం నిజంగానే ఇందులో సాయి పల్లవి సెలెక్ట్ అవుతుందో లేదో కాలమే సమాధానం చెప్పాలి.

## మరో 100 థియేటర్ల లో "లియో" రీ రిలీజ్!




అక్టోబర్ 19 న దసరా పండుగ సందర్భంగా విడుదలైన చిత్రం లియో. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ గా నిలిచింది. టాలెంటెడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం వరల్డ్ వైడ్ గా 600 కోట్ల రూపాయలకి పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం సూపర్ స్టార్ రజనీకాంత్ జైలర్‌ను అధిగమించి 2023లో అత్యధిక వసూళ్ల సాధించిన తమిళ చిత్రంగా నిలిచింది. ఇప్పుడు, తమిళ ఫిల్మ్ సర్కిల్స్ నుండి వస్తున్న తాజా అప్డేట్‌ల ప్రకారం, లియో తమిళనాడు అంతటా 100కి పైగా స్క్రీన్‌లలో రీ రిలీజ్ చేయడానికి సిద్ధంగా ఉంది. రీ రిలీజ్ ప్లాన్ వెనుక కారణం టిక్కెట్ కౌంటర్లలో మంచి వసూళ్లను సాధించగల మంచి సినిమాలు ఏమీ లేకపోవడం. 5వ వారంలో కూడా లియో బాక్సాఫీస్ వద్ద మంచి రన్‌ను కొనసాగిస్తోంది. త్రిష, సంజయ్ దత్, అర్జున్, ప్రియా ఆనంద్, గౌతమ్ మీనన్ కీలక పాత్రల్లో నటించిన లియోను ఎస్ఎస్ లలిత్ కుమార్ నిర్మించారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు.

## మెహరీన్ బ్యూటీకి మారుతి ఫిదా!




ఇండస్ట్రీకొచ్చిన కొత్తలో మెహరీన్ పిర్జాదా చబ్బీలుక్ ఓ సంచలనం. సాధారణంగా చబ్బీ గాల్స్ ని కోలీవుడ్ తరహాలో టాలీవుడ్ అంత ఈజీగా యాక్సెప్ట్ చేయదు. కానీ మెహరీన్ బ్యూటీకి మాత్రం అదే లుక్ ప్లస్ అయింది. ఫ్రెష్ ఫేస్..చబ్బీ లుక్ ఆడియన్స్ కి కొత్త ఫీల్ ని అందించింది. దీంతో కొన్నాళ్లు అదే లుక్ లో ఆడియన్స్ ని అలరించింది. కానీ రాను రాను ఆ లుక్ అంతే బోర్ కొట్టింది. మెహరీన్ రూపంలో కొన్ని రకాల మార్పులు నెగిటివిటీని తెచ్చిపెట్టాయి. దీంతో అమ్మడు స్లిమ్ అయింది. ఒకానొక దశలో ఏకంగా జీరో సైజ్ లోకి వెళ్లిపోయింది. ఆ లుక్ లోనూ కొన్ని సినిమాలు చేసింది. అయితే చబ్బీ లుక్ ముందు జీరో సైజ్ పూర్తిగా తేలిపోయింది. ఇప్పటికన్నా అప్పుడే అందంగా ఉండేది అనే కొత్త విమర్శ వినిపించింది. దీంతో మెహరీన్ సైతం కన్ ప్యూజన్ లో పడింది. ముందు నుయ్యి...వెనుక గొయ్యి అన్న చందంగా సన్నివేశం ఎదురైంది. సన్నబడితే సన్నగా ఉందంటున్నారు? కాస్త వెయిట్ పెరిగితే చబ్బీ గాళ్ అంటున్నారు? ఇదెక్కడి న్యాయం అని కామ్ అయింది. దీంతో అమ్మడు కొన్నాళ్ల పాటు సోషల్ మీడియాలో ఎలాంటి ఫోటోలు పోస్ట్ చేయలేదు. ఇటీవలే కొన్ని కొత్త ఫోటోలు రిలీజ్ చేసింది. అందులో మెహరీన్ ఏకంగా ఓ కొత్త బ్యూటీనే పరిచయం చేసింది. వెయిట్ ని పర్ఫెక్ట్ గా బ్యాలెన్స్ చేసి తీసుకొచ్చిన ఛేంజ్ మెహరీన్ కి ప్రశంసలు తీసుకొస్తుంది. ఈ నేపథ్యంలో సొగసరి ఓ ఇంట్రెస్టింగ్ విషయాన్ని లీక్ చేసింది.

ఈ కొత్త లుక్ లో ఇటీవలే దర్శకుడు మారుతిని కలిసిందిట. మంచి రోజులొచ్చాయి సినిమాలో మరీ సన్నగా కనిపించావ్. ఇప్పుడు బాగున్నారు అని పొగిడేసారని తెలిపింది. ఇకపై ఇదే లుక్ మెయింటెన్ చేస్తానని అభిమానులకు ప్రామిస్ చేసింది. ప్రస్తుతం మెహరీన్ కోలీవుడ్ లో సినిమాలు చేస్తోంది. అలాగే హిందీలో ఓ వెబ్ సిరీస్ లో నటిస్తోంది.

## 200 కోట్ల క్లబ్ దిశగా "టైగర్ 3"




బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ యాక్షన్ ఎంటర్టైనర్ టైగర్ 3 చిత్రం థియేటర్ల లో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను, అభిమానులని విశేషం గా ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం సల్మాన్ ఖాన్ కెరీర్ లోనే అత్యధిక వసూళ్లు రాబడుతూ దూసుకు పోతుంది. ఈ చిత్రం నిన్న 18 కోట్ల రూపాయల వసూళ్లను రాబట్టడం జరిగింది. ఇది గత నాలుగు రోజులతో పోల్చితే తక్కువే అని చెప్పాలి. వీక్ డేస్ రోజు స్ట్రాంగ్ హోల్డ్ ఉండి ఉంటే ఇంకో 15 నుండి 20 కోట్ల వసూళ్లు రాబట్టేది. ఈ సినిమా ఇప్పటి వరకూ 183 కోట్ల రూపాయల వసూళ్లను రాబట్టింది. త్వరలో 200 కోట్ల రూపాయల క్లబ్ లో చేరడం ఖాయం అని తెలుస్తోంది.తెలుగు మరియు తమిళ భాషల్లో కూడా సినిమా మంచి ఓపెనింగ్స్ ను సొంతం చేసుకుంది. ఇప్పటి వరకూ ఈ రెండు బాషల్లో 5.25 కోట్ల రూపాయల వసూళ్లను రాబట్టడం జరిగింది. కత్రీనా కైఫ్ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రం లో బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలన్ పాత్రలో నటించారు. షారుఖ్ ఖాన్ గెస్ట్ రోల్ లో కనిపించారు. ఈ చిత్రం లాంగ్ రన్ లో మరింత వసూళ్లను రాబట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## బాలయ్య సినిమాలో యంగ్ హీరోనా?



నందమూరి బాలకృష్ణ మొత్తానికి ఈ ఏడాది భగవంత్ కేసరి సినిమాతో కూడా బాక్సాఫీస్ వద్ద మంచి సక్సెస్ అందుకున్నాడు. అంతకుముందు అఖండ, వీర సింహారెడ్డి సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సరికొత్త సెన్సేషన్ క్రియేట్ చేసిన బాలయ్య బాబు మెల్లమెల్లగా తన మార్కెట్ను పెంచుకుంటూ వెళుతున్నాడు. ఇక ఈ దసరాకు భగవంత్ కేసరి సినిమాతో కూడా మరో సక్సెస్ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక తదుపరి సినిమాలో బాబీ దర్శకత్వంలో చేస్తున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టు కూడా చాలా విభిన్నమైన యాక్షన్ లో ఉండబోతున్నట్లుగా తెలుస్తోంది. సితార ఎంటర్టైన్మెంట్స్ లో నాగ వంశీ నిర్మిస్తున్న ఈ సినిమా ప్రొడక్షన్ లో త్రివిక్రమ్ సొంత బ్యానర్ ఫార్చ్యూన్ ఫోర్ కూడా ఒక భాగం కానుంది. దీంతో ఈ ప్రాజెక్టుపై ఇండస్ట్రీలో బజ్ క్రియేట్ అయ్యే అవకాశం ఉంది. ఇక రీసెంట్గా సినిమా షూటింగ్ కూడా మొదలైపోయింది. అయితే ఈ సినిమాలో ఒక ప్రత్యేకమైన పాత్ర కోసం మరొక యువ హీరోను దర్శకుడు రంగంలోకి దింపుతున్నట్లు సమాచారం. దర్శకుడు బాబి ఇంతకుముందు మెగాస్టార్ చిరంజీవితో చేసిన వాల్తేరు వీరయ్య కూడా ఇదే ఫార్మాట్లో వచ్చింది. మెగాస్టార్ చిరంజీవితో పాటు అందులో మాస్ మహారాజ రవితేజ కూడా ఒక ప్రత్యేకమైన పాత్రలో కనిపించి సినిమా విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే ఇప్పుడు బాబి మళ్ళీ అదే ఫార్మాట్లో బాలయ్య బాబును మెయిన్ హీరోగా చూపిస్తూ మరొక హీరో పాత్ర కోసం మలయాళం నటుడు దుల్కర్ సల్మాన్ ను రంగంలోకి దింపుతున్నట్లు టాక్. ఇప్పటికే దుల్కర్ తెలుగులో మహానటి సీతారాం సినిమాలతో మంచి గుర్తింపు అందుకున్నాడు. పాజిటివ్ అయినా నెగిటివ్ షెడ్ ఉన్న పాత్రలు అయినా అతను పర్ఫెక్ట్ గా చేయగలడు అని నిరూపించాడు. కాబట్టి ఇప్పుడు బాలయ్య సినిమాలో దర్శకుడు బాబి అతన్ని ఎలా ప్రజెంట్ చేస్తాడు అనేది కొంత ఆసక్తిని కలిగిస్తుంది. ఇక ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ భాషతో సంబంధం లేకుండా అటు నార్త్ ఇటు సౌత్ లో కూడా అవకాశాలు అందుకుంటున్నాడు. మరి ఇప్పుడు బాలకృష్ణ బాబీ కాంబినేషన్లో వస్తున్న సినిమాలో అతను ఎలాంటి పాత్రలో కనిపిస్తాడో చూడాలి.

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS
SNEHA CLUB

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

SNEHA GROUP OF ORGANISATIONS SNEHA CLUB 23 YEARS CELEBRATIONS

BENEFITS

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/-* షరతులు వర్తిస్తాయి |

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.